ప్రజా వెలుగు ఈ డిజిటల్ వార్త ప్రత్రిక

ప్రజా వెలుగు
E-DIGITAL NEWS

# డ్రగ్స్,గంజాయి వినియోగాన్ని అరికట్టండి



**పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పి వకుల్ జిందాల్, ఇతర అధికారులు**

గుంటూరు జిల్లా ప్రతినిది:-మాదక ద్రవ్యాల వినియోగాన్ని ప్రాథమిక దశలోనే గుర్తించాలని, వీటికి విద్యార్థులు ఆకర్షితులు కాకుండా నిరోధించాలని అధికారులను గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కోరారు. జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ విద్యాసంస్థలు, హాస్టళ్లలో నిరంతర పర్యవేక్షించాలని, మాదక ద్రవ్యాలకు ఆకర్షితులవుతున్న విద్యార్థులను ప్రారంభ దశలోనే గుర్తించాలని ఆదేశించారు. అలవాటు పడుతున్న యువతకు తగిన కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్ట్ డీ-అడిక్షన్ సెంటర్లలో చికిత్స అందేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఏర్పడిన ఈగల్ క్లబ్బుల నోడల్ అధికారుల వివరాలు పోలీస్ శాఖకు పంపించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈగల్ క్లబ్బుల ద్వారా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వాటి నివేదికలను తదుపరి సమావేశానికి అందించాలని సూచించారు. మత్తు, వైద్య మందుల విక్రయంలో డ్రగ్ కంట్రోల్ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాల హానికర ప్రభావాలపై విద్యార్థులు, యువతకు ప్రచారం చేయాలని చెప్పారు. మత్తు లేదా మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం, తయారీ, సరఫరా వంటి సమాచారం ఎక్కడైనా కనిపించిన వెంటనే పోలీసులకు తెలపాలన్నారు. ఎస్పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఈగల్ టీమ్ సమన్వయంతో పటిష్ట చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు. నవంబర్ 1 నుండి 28 వరకు 12 కేసులు నమోదు చేసి, 42 మందిని అరెస్టు చేసి, ఒక వాహనాన్ని సీజ్ చేసినట్లు వివరించారు. 'సంకల్పం %-% మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం' పేరుతో యువతలో అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రూపొందించిన పోలీస్ శాఖ ప్రచార పోస్టర్లను కలెక్టర్, ఎస్పి ఆవిష్కరించారు.

### కేజీ గంజాయి స్వాధీనం నలుగురు అరెస్ట

ప్రజాశక్తి-ముప్పాళ్ల : గంజాయి కలిగి ఉన్న నలుగురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.అనిల్ కుమార్ తెలిపారు. లంకెలకూరపాడు గ్రామ శివారులోని చెరువు కట్ట వద్ద ఒక మహిళ ఇంటికి వెళ్లి రూ.లక్ష డిమాండ్ చేస్తూ ఆమెపై దాడికి దిగిన కేసులో చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన

బోరిగర్ల నాగరాజు, మధిర లక్ష్మిరెడ్డి, కుమ్మేత మహేశ్వరరెడ్డి, లంకెలకూరపాడు గ్రామానికి చెందిన క్రిష్టిపాటి శివానాగిరెడ్డిని అరెస్టు చేస్తున్న సమయంలో వారి వద్ద సుమారు కేజీ గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై గతంలో కూడా పలు కేసులు ఉన్నాయని, అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువుమరో రెండు నెలలు పాటుపొడిగింపు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలుపాటుడిసెంబర్ 01.2025 నుండి జనవరి 31,2026 వరకులేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లుసమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుకే.ఎస్. విశ్వనాథన్ ఆదేశాలుజారీ చేశారు.ప్రస్తుతం నవంబర్,30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మరోరెండు నెలలు పాటుడిసెంబర్ 01.2025 నుండి జనవరి 31,2026వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందనిసమాచార పౌర సంబంధాల శాఖసంచాలకులు తెలియజేశారు.

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని సిఆర్డిఏ కార్యాలయం వద్ద 15 బ్యాంకింగ్ మరియు బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సహచర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న గుంటూరు జిల్లా ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేష్



# ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి : రైతుసంఘం



పెదనందిపాడు : ధాన్యం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతుసంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రమైన కాకుమానులో నాయకులు గురువారం పర్యటించి, వరి ధాన్యాన్ని, రైతులు ఆరబోసిన కల్లాల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర బస్తా రూ.1792 ఉందని, తేమశాతం అధికంగా ఉందనే సాకుతో ధాన్యాన్ని కొనేందుకు ప్రభుత్వం విముఖత చూపుతుండడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు రూ.1300కు తెగనమ్ముకుంటున్నారని అన్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో ఎప్పుడు వర్షం పడి ధాన్యం తడిసిపోతుందోనని భయపడి రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. మొదట్లో రూ.1400కు కొన్న వ్యాపారస్తులు ప్రస్తుతం రూ.1300కే కొంటున్నారని చెప్పారు. ఎకరానికి ఖర్చులు రూ.30 వేలు, కౌలు రూ.20 వేలు మొత్తంగా రూ.50 వేలు అవుతుండగా 25-30 బస్తాల దిగుబడే వచ్చిందని, 30 బస్తాల ధాన్యాన్ని అమ్మితే రైతుకు రూ.39 వేలే వస్తున్నాయని, ఎకరాకు రూ.11 వేల నష్టం వస్తోందని వివరించారు. మద్దతు ధరకు కొంటే కొంతైనా నష్టం తగ్గుతుందన్నారు. తేమ శాతం ఎంత ఉన్నా మద్దతు ధరకు ప్రభుత్వమే కొనాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో నాయకులు

ఎం.వెంకటేశ్వర్లు, డి.రమేష్‌బాబు, జె.రామారావు పాల్గొన్నారు.

# శారదానికేతనం మరో వెయ్యేళ్లు కొనసాగాలి

నూరేళ్ల చరిత్రగల శ్రీశారదా నికేతనంలో విద్యనభ్య సిస్తున్న విద్యార్థినుల భవిష్యత్తు గురించి ప్రభుత్వాలు, నగర పెద్దలు ఆలోచించి మరో వెయ్యేళ్లపాటు కొనసాగేలా చర్యలు చేపట్టాలని సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ పిలుపునిచ్చారు. గురువారం బ్రాడీపేటలోని శారదానికేతనం ప్రాంగణంలోని ఉన్నవ లక్ష్మీనారాయణ 148వ జయంతిని పురస్కరించుకొని అమరావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మాలపల్లి' నవలా దినోత్సవానికి జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మా ధనుంజయరెడ్డి అధ్యక్షత వహించారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ ఆనాటి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులకు అద్దంపట్టేలా మాలపల్లి నవలను ఉన్నవ లక్ష్మీనారాయణ రచించారన్నారు. ఆ రోజుల్లో ఉన్నతమైన ఆశయాలతో ఉన్నవ దంపతులు స్థాపించిన శ్రీ శారదానికేతనం భావితరాలకు కూడా సేవలందించేలా ప్రభుత్వాలు, సేవా తత్పరులు సహకారం అందించాలని కోరారు. మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఉన్నవ లక్ష్మీనారాయణ ఒక మహర్షి అని, 103 ఏళ్ల క్రితమే నాటి సమాజంలో వేళ్లూనుకున్న రుగ్మతులను, లోపాలను స్పృశిస్తూ తన




నవలకు మాలపల్లి అని పేరు పెట్టడం సాహసమని చెప్పారు. గాంధీ మార్గదర్శకాలతో రామదాసు పాత్రను తీర్చిదిద్ది, సంఘ సంస్కరణకు పునాదులు వేశారన్నారు. మాలపల్లి లక్ష్యాలు ఇంకా పూర్తి కాలేదని, కనీస పౌరుడి అవసరాలు నెరవేరాలంటే ఉన్నవ, అంబేద్కర్, మహాత్ముని స్ఫూర్తితో మరొకసారి సాంఘిక ఉద్యమాలు జరగాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించాచారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉన్నవ లక్ష్మీనారాయణ, లక్ష్మీబాయమ్మ లాంటి మహానుభావులను స్మరించుకునేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వాళ్లు చేసిన సేవలను, కృషిని తెలియజేస్తూ ముందుకెళ్లాలన్నారు. ఉన్నవ రచించిన మాలపల్లి ప్రభావం నాటి సమాజాన్ని, రచయితలను ప్రభావితం చేసిందన్నారు. కవికి, నదికి మరణం లేదని, ఉన్నవ దంపతులు సజీవంగా మనందరి హృదయాల్లో కొలువున్నారని అన్నారు. అనంతరం శారదానికేతనం కరస్పాండెంట్ టి.శ్రీనివాసరావు ప్రసంగించారు. తొలుత ఉన్నవ దంపతుల చిత్రపటానికి అతిథులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. మాలపల్లి నవలా విశిష్టతను తెలియజేస్తూ స్కిట్ ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త డి.ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం, ఉన్నవ కుటుంబ సభ్యులు హేమ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోటిరత్నం, హైస్కూల్ హెచ్ఎం ఎన్.ఉషాకుమారి, డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినిరుకుమార్, చలవతిరావు, నారాయణరెడ్డి, మేకల రామారావు పాల్గొన్నారు.

# రాజధానిలో ఆర్థిక కార్యకలాపాలు పెంచుతాం

రాజధాని ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ చెప్పారు. అధికారులతో గుంటూరు కలెక్టరేట్‌లో ఆయన బుధవారం సమీక్షించారు. గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లు తమీమ్ అన్సారియా, కృతికా శుక్లా, తాడికొండ, పెదకూరపాడు ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, భాష్యం ప్రవీణ్ హాజరయ్యారు. రాజధానికి రెండోదశ భూ సమీకరణపై చర్చించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో అనేక సంస్థలకు స్థలాలను కేటాయించామన్నారు. రైతుల భూమికి విలువ పెరగాలని, అందుకు ఆర్థిక కార్యకలాపాలు పెరగాలని అన్నారు. రాజధాని ప్రాంతంలో 2500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలని, అంతర్జాతీయ స్థాయి క్రీడానగరం అభివృద్ధి కావాలని, తద్వారా ఆర్థిక కార్యకలాపాలు



పెరుగుతాయని చెప్పారు. ఈ విషయాలు పట్ల సిఆర్‌డిఎ కమిషనర్, అదనపు కమిషనర్, కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో చర్చించామన్నారు. భూ సేకరణలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించినట్లు తెలిపారు. త్రీ మెన్ కమిటీ సూచనల మేరకు చర్యలు చేపట్టాలన్నామని తెలిపారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు సంబంధిత అధికారులను నియమించాలని కోరామని, మొదటి విడత ల్యాండ్ పూలింగ్‌లో జరీబు భూములు గ్రామ కంఠాలు, వాస్తు మేరకు ప్లాట్‌లు లేకపోవడం వంటి సమస్యలు తలెత్తాయని, వాటిని అధిగమించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించామని వివరించారు. గతంలో పొరపాట్లు జరిగి ఉంటే వాటిని సరి చేయాలన్నామన్నారు. ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ ఏడు గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చించామని, శుక్రవారం నుండి గ్రామస్థాయిలో కార్యాలయాలు పనిచేస్తాయని చెప్పారు.

# వైజాగ్ సమ్మిట్ సగం ఫలితం రాబట్టేసిన చంద్రబాబు.

ఏపీలో గత నెలలో కూటమి సర్కార్ విశాఖ వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించింది. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సద్దస్సు నిర్వహించింది. ఇందులో దాదాపు 14 లక్షల కోట్ల వేర ఎంవోయూలు కూడా కుదుర్చుకుంది. అయితే ఈ ఎంవోయూల్ని కార్యరూపంలోకి తెచ్చేందుకు అంతే స్థాయిలో శ్రమిస్తోంది. దీని ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి. ఇందులో సగానికి పైగా ఎంవోయూలు శంకుస్థాపన బాటలో ఉన్నట్లు సీఎం చంద్రబాబు ఇవాళ ప్రకటించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50 శాతానికి పైగా ఆమోద ప్రక్రియలోకి వచ్చాయని, 45 రోజుల్లోగా వీటికి శంకుస్థాపన జరిగేలా చూడాలని సీఎం చంద్రబాబు ఇవాళ అధికారులను ఆదేశించారు. ఇవాళ సచివాలయంలో జరిగిన 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశంలో రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు బోర్డు ఆమోదం తెలిపింది. దీంతో 56,278 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఇందులోనే ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.దీంతో విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని చూసే ప్రముఖ సంస్థలు పెద్దఎత్తున ఏపీకి వస్తున్నాయని



ఆయన తెలిపారు. కంపెనీలు స్థాపించడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆయా కంపెనీలకు అవసరమైన నీరు, విద్యుత్, భూమి వంటి సౌకర్యాలను కల్పిస్తున్నాం, వాటి విషయంలో పారదర్శకత పాటిస్తుండడం వల్లనే ప్రాజెక్టులు ఏపీకి వస్తున్నాయన్నారు.20 రోజుల క్రితం విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తే ఇప్పటికే రూ.7.69 కోట్ల విలువైన ఒప్పందాలు ఆచరణ దిశగా అడుగులు వేస్తున్నాయని సీఎం తెలిపారు. ఈ ఎంఓయూలు అన్నింటికీ ఏయే జిల్లాల్లో ఏర్పాటు చేయాలి, ఎక్కడెక్కడ భూములివ్వాలనే అంశంపైనా నిర్ణయాలు జరిగాయన్నారు. ఇక మిగిలిన ఎంఓయూలను వీలైనంత త్వరగా పట్టాలెక్కించాలని అధికారులకు సూచించారు. 45 రోజుల్లోగా ఎంఓయూలు అన్నింటినీ గ్రౌండింగ్

అయ్యేలా చూడాలన్నారు. వీలైనన్ని ఎంఓయూలను గ్రౌండింగ్ చేసి దావోస్ సదస్సుకు వెళ్తే మరిన్ని పెట్టుబడులను వస్తాయన్నారు. దావోస్ పర్యటనకు ముందే 75 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన జరిగేలా చూడాలన్నారు. ఎంఓయూల గ్రౌండింగ్‌పై ప్రతీ వారం సీఎస్ సమీక్షించాలని ఆదేశించారు.

# మనస్పర్థలు సహజం, గుర్తింపు కోరుకోలేదు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. కూటమి నాయకుల ఐక్యతే రాష్ట్ర అవృద్ధికి మూలమని చెప్పుకొచ్చారు. 15 ఏళ్లు ఇదే స్ఫూర్తి కొనసాగితే అభివృద్ధి సుస్థిరమవుతుంద ని పేర్కొన్నారు. దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నామని.. క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుక గా మారుదామని పిలుపునిచ్చారు. కూటమి పార్టీల మధ్య ?చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్ ఉంటే కలిసి మాట్లాడుకుందామని సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి పవన్ కీలక వ్యాఖ్యలు చేసారు.డిప్యూటీ సీఎం పవన్ చిత్తూరు లో కూటమి నేతలతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వానికి ఇంత బలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తీసుకురాకపోతే మనకు ఎన్ని పదవులు ఉన్నా నిష్ప్రయోజనమే అని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులు ప్రారంభించామని, ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించగలిగామని అన్నారు.ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా పదోన్నతి ఎంత కీలకమో తెలుసు కాబట్టే... ఎటువంటి పైరవీలకు తావు



లేకుండా అర్హతే ఆధారంగా ఉద్యోగులకు పదోన్నతలు కల్పించామన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవస్థల ప్రక్షాళనపై ఇంత బలంగా ముందుకు వెళ్తుందంటే మీ అందరూ ప్రభుత్వానికి అండగా నిలబడడంతోనే ఇదంతా సాధ్యమైందని చెప్పారు.కూటమిలో ఉన్న మూడు పార్టీల నాయకులకు విభిన్న భావజాలాలు ఉన్నా... మనందరం రాష్ట్రం బాగుండాలి– అరాచకాలు ఉండకూడదనే సదుద్దేశంతో ఒక గొడుగు కిందకు వచ్చి కూటమిగా ఏర్పడ్డామని చెప్పారు. మనలో మనకు చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్, మనస్పర్థలు ఉండ టం సహజమని పేర్కొన్నారు. ఒక చోట కూర్చొని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరతాయని చెప్పుకొచ్చారు. ఆ రోజు చిన్నగా మొదలుపెట్టిన కూటమి ఈ రోజు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి ఎంతో బలమైన శక్తిగా మారిందన్నారు.ఈ రోజు ఇంత మందికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వగలిగా మంటే కారణం మనందరి ఐక్యతే. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు కష్టపడితే రాష్ట్రానికి సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందని చెప్పారు. తాను 2008 నుంచి రాజకీయాల్లో ఉన్నానని...ఏనాడు కూడా గుర్తింపు కోరుకోలేదన్నారు. ఏ వ్యక్తికి అయినా పదవి అనేది బాధ్యత తప్ప అలంకారంగా మారకూడదని పవన్ సూచించారు.

# చంద్రబాబు కేసుల కొట్టివేతపై జగన్ షాకింగ్ కామెంట్స్..!!

మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన వ్యాఖ్యలు చేసారు. చంద్రబాబు పాలన పైన మండి పడ్డారు. అన్ని వర్గాలను మోసం చేసారని ధ్వజమెత్తారు. కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి అధికారులను బెదిరించి కేసులు కొట్ట కొట్టేయించుకుంటున్నారని విమర్శించారు. టీటీడీ పరకామణి కేసు పైనా

జగన్ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. రైతులను చంద్రబాబు వదిలేసారని విమర్శించారు. సంక్షేమం అమలు కావటం లేదన్నారు. తమ పార్టీ నేతల పైన కక్ష్య పూరితంగా కేసులు నమోదు చేసి వేధిస్తు న్నారని జగన్ మండిపడ్డారు.టీటీడీ పరకామణి కేసుపై మాజీ సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. పరకామణి వివాదం ఆశ్చర్యం కలిగించే కేసు అని.. ఈ కేసులో దొరికింది 9 డాలర్లు అని చెప్పుకొచ్చారు. ప్రాయశ్చిత్తంగా రూ.14కోట్ల ఆస్తులను టీటీడీకి ఇచ్చారని వ్యాఖ్యానించారు. దొంగ దొరకగానే కేసు నమోదైందని, తిరుపతి కోర్టులో చార్జ్‌షీట్ వేశారని గుర్తుచేశారు. మెగా లోక్ అదాలత్‌లో కేసును పరిష్కరించారని తెలిపారు. జ్యుడిషియల్ విచారణ జరిగాక.. మళ్లీ కేసును తెరపైకి తెచ్చారని పేర్కొన్నారు. రాజకీయాల కోసం ఇదంతా తిరగదోడుతున్నారని తెలిపారు. పరకామణి దొంగ..



జీయర్ స్వామి మఠంలో క్లర్క్‌గా పనిచేశారని చెప్పుకొచ్చారు. పరకామణి లెక్కింపులో ఎన్నో ఏళ్లుగా ఉన్నారని అన్నారు. తిరుమల హుండీ లెక్కింపును తమ ప్రభుత్వంలో పారదర్శకం చేశామని జగన్ వివరించారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు స్కాంలు చేస్తున్నారని ఆరోపించారు. కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి అధికారులను బెదిరించి కేసులు కొట్ట కొట్టేయించు కుంటున్నారని జగన్ విమర్శించారు.

# జగన్ అంత సీరియస్ గా లేనట్లుందిగా...?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు కనిపించడం లేదు. మరో రెండు నెలలు మాత్రమే ఎన్నికలకు సమయం ఉంది. జవరి లో ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి. అయితే స్థానిక సంస్థల ఎన్నిలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా మాత్రం జగన్ ఏ మాత్రం ఫోకస్ పెట్టలేదు. స్థానికసంస్థల ఎన్నికల్లో ఎటూ అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు ఉంటాయని భావించి వాటిని వదిలేశారా? అన్న అనుమానం వ్యక్తమవుతుంది. నిజానికి స్థానికసంస్థల ఎన్నిలకు ముందస్తు ప్రిపరేషన్ చేసుకోవాలంటే తొలుత నియోజవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించాలి. అనేక నియోజకవర్గాల్లో ఇప్పటికీ పార్టీకి ఇన్ ఛార్జులు లేరు. ఈ ఎన్నికల తర్వాత...

అంటే జగన్ స్థానిక సంస్థల ఎన్నికలపై సీరియస్ గా లేనట్లే కనిపిస్తుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తర్వాత మాత్రమే తమ ఓటు బ్యాంకు, పార్టీ క్యాడర్ గ్రామ, మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థాయిలో స్థిరపడుతుందని జగన్ భావిస్తున్నప్పటికీ ఇప్పటి నుంచే ఎందుకన్న ధోరణిలో జగన్ ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ స్థానిక సంస్థల ఎన్నికల కోసం జిల్లాల పర్యటనలు చేయాల్సిన అవసరం లేదు. అలాగని ఊరికే కూర్చోకూడదు. ముందుగా నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులను నియమించడంతో పాటు లోకల్ ఎన్నికలకు సంబంధించి తన మనసులో ఉన్న మాటలను నియోజకవర్గాల ఇన్ ఛార్జులకు చెప్పాలి. అప్పుడే అభ్యర్థుల ఎంపికలో ఒక స్పష్టత ఉంటుంది. అభ్యర్థుల ఎంపికే కీలకం...




అభ్యర్థుల ఎంపిక స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకం. తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో కూర్చుని అభ్యర్థులను నిర్ణయించలేరు. అలాగని ఎన్నికలు జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద క్యాడర్ బలంగా నిలబడాలంటే జగన్ స్వయంగా రంగంలోకి దిగి ముఖ్యమైన కార్యకర్తలతో సమావేశం కావాల్సి ఉంటుంది. కానీ వైసీపీ ఓటమి పాలయి రెండేళ్లవుతున్నా ఇప్పటి వరకూ అలాంటి చర్యలు తీసుకోలేదు. కొన్ని పర్యటనలకు వెళుతున్నా.. జనం, క్యాడర్ భారీగానే వస్తున్నప్పటికీ వారు ఎన్నికల సమయం ఉండేవరకూ జగన్ వారితో ముఖాముఖి మాట్లాడుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి పనులను కూడా చేపట్టకపోతే కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడటానికి కూడా రారు. జగన్ ఇప్పటికైనా మేలుకుంటే మంచిదన్న సూచనలు సీనియర్ నేతల నుంచి వినిపిస్తున్నాయి.

నిలుస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కొండవీడును కూడా ఈ మార్గంతో అనుసంధానించేలా చూస్తానన్నారు. ఈ ప్రతిపాదనలపై ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తోనూ మాట్లాడాలని సూచించారు. వినతిపత్రం ఇచ్చినవారిలో శావల్యాపురం %-% బాపట్ల రైల్వేలైన్ సాధనా సమితి ప్రెసిడెంట్ గోగినేని నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గుడిపల్లి నాగభూషణం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలూరి శ్యామ్ మోహన్‌రావు, సెక్రటరీ తోట బ్రహ్మస్వాములు, ట్రెజరర్, ప్రచార కార్యదర్శి వెల్లంపల్లి రాము (శ్రీరాములు) పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలకు చెల్లించిన డబ్బు ఇప్పించండి



మాచర్ల:-మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని టిట్కో గృహాల కోసం డబ్బుచెల్లించిన లబ్ధిదారుల సొమ్మును తిరగి ఇప్పించాలని కౌన్సిలర్ సుభాని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మదార్ సాహెబ్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం జరిగింది. అజెండాలోని అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. 29వ వార్డు కౌన్సిలర్ షేక్ సుభాని మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం టిట్కో గృహాలు కోసం తన వార్డు లబ్ధిదారులు రూ.12 వేలు చొప్పున చెల్లించారని, ఆ సమయంలో గృహాలు పూర్తికాలేదని, లబ్దిదారులకు అప్పగించలేదని చెప్పారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆ లబ్దిదారుల్లో కొంతమందిని టిట్కో గృహాల లబ్దిదారుల జాబితా నుండి తొలగించి, జగనన్న కాలనీలో ప్లాట్లను కేటాయించిందన్నారు. అక్కడ వాళ్లు ఇళ్లు నిర్మించుకొనేందుకు ప్రయత్నిస్తున్నారని, టిడ్కో గృహాలు కోసం వారు కట్టిన డిపాజిట్ నగదు మాత్రం అలానే ప్రభుత్వం వద్ద ఉండిపోయిందని, వారి డబ్బులు తిరిగి ఇప్పించాలని తమపై ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. దీనిపై గతంలోనూ పలుమార్లు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. కమిషనర్ వేణుబాబు స్పందిస్తూ ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, మరోసారి వారికి విషయాన్ని వివరించి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తామని చెప్పారు.

# దేశం గర్వించే స్థాయికి పిల్లల్ని తీర్చిదిద్దండి



నాదెండ్ల:-వ్యవసాయంపై ఆధారపడి బతికే పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థుల్ని దేశం గర్వించే స్థాయిలో తీర్చిదిద్దాలని, నాణ్యమైన విద్యాబోధనలో రాజీపడొద్దని ఉపాధ్యాయులకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు సూచించారు. మండలంలోని సాతులూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి అయినా అరవిందబాబు, స్థానిక ఎమ్మెల్యే పుల్లారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ ఈ పాఠశాల నుండి అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని, ఎంతోమంది గొప్పవిద్యార్థులను సాతులూరు పాఠశాల అందించిందని చెప్పారు. పాఠశాల ప్రతిష్టను కాపాడుకోవడానికి అందరం కృషి చేయాలన్నారు. విలువలతో కూడిన విద్యను పొందిన వారే శాశ్వత విజయాన్ని సాధించగలరని చెప్పారు. పుల్లారావు మాట్లాడుతూ పాఠశాల హెచ్‌ఎం గోరంట్ల శ్రీనివాసరావు తన సొంతనిధులతో విద్యార్థులకు మేలు చేస్తున్నారని, గతంలో కొండవీడులో పనిచేసినప్పుడు రూ.15 లక్షలతో అక్కడి పాఠశాలను అభివృద్ధి చేశారని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలకు అరవిందబాబు ఇటీవల బహూకరించిన సరస్వతిదేవి విగ్రహాన్ని ఇద్దరు ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. కొత్తగా నిర్మించిన డిజిటల్

# రాజధానిలో బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

రాజధానిలో బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

-ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం

-దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు

-కార్యాలయాలు వస్తున్నాయి

-బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత

-బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలి

-25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్ర్యరేఖ నుంచి బయటకు వచ్చారు

-మధ్యతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి

-రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు.

-మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి

-అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి

-ఏపీలోని రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర

-నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు

-అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటింది

-ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన

-15 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి

-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయం

-రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు

రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి




-కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు.

-ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి

-భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.

-గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి

-ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు.

-విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు

-క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం

-కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.

-ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం
-ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ప్లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా
-ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఏపీ
-రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నాను.

# ఉర్దూ భాషాభివృద్ధికి కృషి



-రాష్ట్రంలో ఉర్దూ భాషకు ప్రాధాన్యం
- రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగ అవకాశాలు
- ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ సిబ్లీ, ఎమ్మెల్యే నసీర్
- సిబ్లీ, ఏపీ మైనారిటీ కమిషన్ డైరెక్టర్ జమీర్ కు ఘన సత్కారం

ఉర్దూ భాషాభివృద్ధికి అవిశ్రాంత కృషి చేస్తామని ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయానికి వచ్చిన ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ సిబ్లీ, ఏపీ మైనారిటీ కమిషన్ డైరెక్టర్ పఠాన్ జమీర్ కు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఉర్దూ భాష ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికి పదవులు వస్తాయని చెప్పడానికి ఫరూక్ సిబ్లీ, జమీర్ నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉండగా అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. సిబ్లీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉర్దూ భాషాభివృద్ధి సాధ్యమవుతుందనే నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ రంగంలో ప్రభుత్వ రంగంలో ఉర్దూ భాష మంచి అవకాశాలు రాబోతున్నాయని చెప్పారు. అంజుమన్ పాఠశాల్లో 400 మంది విద్యార్థులు ఉర్దూ నేర్చుకుంటున్నారు

# సీఎం సహాయ నిధి పేదల పాలిట ఆపద్బాంధవం..



ఆర్థిక సంక్షోభంలో కూడా ఏడాదిన్నర కాలంలోనే 3.5 కోట్ల రూపాయల చెక్కులు ఇచ్చాము.

నందిగామలో 67 మంది లబ్ధిదారులకు 34.34 లక్షలు.

నందిగామ, నవంబర్ 29: ఆర్థిక సంక్షోభాల మధ్య కూడా పేదల పరిస్థితులపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం, ఏడాదిన్నర కాలంలోనే సీఎం సహాయ నిధి ద్వారా మూడున్నర కోట్ల రూపాయల చెక్కులను ప్రజలకు

అందజేసింది. ఈ క్రమంలో శనివారం నందిగామ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను 67 మంది లబ్ధిదారులకు గాను 34,34,792 రూపాయలు నేరుగా అందజేశారు. కూటమి నేతలతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారికి శ్రీమతి తంగిరాల సౌమ్య గారి కార్యాలయంలో జరిగింది. పేదలు, వికలాంగులు, వృద్ధులు, సామాన్య ప్రజలు తదితరులకు ఈ సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం తన సంక్షోభ నిర్వహణా సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. "ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి ఉంది. ఆర్థిక కష్టాలు ఉన్నా, సీఎం సహాయ నిధి ద్వారా ప్రతి అవసరానికి సహాయం చేస్తాము" అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ చెప్పారు.నందిగామ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారి కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు ఈ సహాయానికి సంతోషం వ్యక్తం చేస్తూ,కూటమి ప్రభుత్వానికి,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, కూటమి సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు,డీసీ చైర్మన్లు,స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సంఘటన ప్రజల్లో ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని మరింత పెంచినట్లుగా కనిపిస్తోంది.

# వట్టిచెరుకూరు మండలంలోని పలు గ్రామాల పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు

వట్టిచెరుకూరు మండలంలోని పలు గ్రామాల పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు గారితో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు శనివారం ప్రారంభోత్సవం నిర్వహించారు.



పెమ్మసాని గారి కామెంట్స్

-ఊరి పేరులో తీయదనం

-గుండె నిండా వ్యవసాయం

- చదువుపై మమకారం పెంచుకున్న వట్టిచెరుకూరు గ్రామ ప్రజలకు, రైతులకు నా హృదయపూర్వక నమస్కారాలు.

-మండల పరిధిలో గ్రామ పెద్దలు నాయకులు ప్రజల ఆధ్వర్యంలో తీర్చిదిద్దుకున్న చెరువును చూసి చాలా ఆనందం వేసింది.

- అందులో ఉన్న చెరువు మట్టిని తొలగించి ఊరి బాగు కోసం ఉపయోగించుకోవడం అన్నది మరిన్ని గ్రామాలకు, మండలాలకు స్ఫూర్తి కలిగించే అంశం.

- 2019 24 మధ్యలో కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి రూ. 14 వేల కోట్ల రూపాయలను జలజీవన్ మిషన్ ద్వారా అందజేసింది.

- కానీ వైసీపీ ప్రభుత్వం ఆ నిధులను పట్టించుకోకుండా వదిలేయడం వల్ల ఆ నిధులు ఉపయోగించకుండానే వెనక్కి వెళ్లిపోయాయి. చివరకు ఆ పథకం నిధులు వేస్ట్ అయ్యాయి.

– మన కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ఆ పథకాన్ని తిరిగి రాష్ట్రానికి ఉపయోగపడేలా అమల్లోకి తీసుకురావడం జరిగింది.

– రాష్ట్రానికి ఆదాయం పెరగడం లేదు కానీ, సంక్షేమ పథకాలకు మాత్రం ఖర్చులు తగ్గడం లేదు.

– దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా అత్యధికంగా ఇచ్చే పెన్షన్ల విలువ రూ. 2వేలు మాత్రమే.

– ఆంధ్రప్రదేశ్లో ఒక పెన్షన్ లకి ఏడాదికి రూ. 35 వేల కోట్లను ఖర్చు పెడుతున్నాము.

– తల్లికి వందనం, ఫ్రీ బస్సు, అన్నదాత సుఖీభవ తదితర అన్ని పథకాలకు సంబంధించి దాదాపు రూ. 65 వేల కోట్లకు పైగా నిధులను మన రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుంది.

–ఇవేగాక మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు మన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేయవలసి ఉంది.

– ఈ అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటినీ ప్రజలు గమనించాలి.

–దీనికి తోడు రాష్ట్రానికి భారీ పరిశ్రమలు వస్తే, పెట్టుబడుల ద్వారా రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది.

–కేంద్ర ప్రభుత్వంలో ఇచ్చే పథకాలకుగాను 60% సెంట్రల్ ఫండ్స్ ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి మిగిలిన 40% మ్యాచింగ్ ఫండ్ ఇవ్వాలి.

– అయితే ఆ మ్యాచింగ్ ఫండ్ అందజేసే విధంగా రాష్ట్రానికి ఆదాయం అంతగా లేదు.

– అయినా సరే రాష్ట్ర ప్రభుత్ ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎక్కడ సంక్షేమ పథకాల విషయంలో వెనక్కి తగ్గడం లేదు.

– గుంటూరు ఛానల్ కూడా మన జిల్లాలో దాదాపు మూడు దశాబ్దాల కల.

– దాదాపు 11 మండలాలకు పైగా ఉపయోగపడే ఈ గుంటూరు ఛానల్ పనులను త్వరలోనే మొదలుపెడతామని భరోసా ఇస్తున్నాము.

– మన ప్రాంత ప్రజల కోసం ప్రాంత అభివృద్ధి కోసం నేను ఇక్కడున్న, ఎక్కడున్నా, ఢిల్లీలో ఉన్నా సరే, కృషి చేస్తూనే ఉంటానని స్పష్టం చేస్తున్నాను.

**ఎమ్మెల్యే రామాంజనేయులు గారి కామెంట్స్**

–వట్టిచెరుకూరు మండలంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను వరుసగా కల్పిస్తున్నాం.

– ప్రజల కోరిన విధంగా ప్రముఖ ప్రాంతాలలో కావాల్సిన సి.సి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, షెడ్డులు అందజేస్తున్నాం.

– రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అఖండ విజయం అందజేయాలని కోరుతున్నాం.

CMRF చెక్కుల పంపిణీ

కార్యక్రమం అనంతరం వట్టిచెరుకూరు మండల పరిధిలోని అర్హులైన వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కింద CMRF చెక్కులను ఎమ్మెల్యే రామాంజనేయులు గారు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని గారు కలిసి అర్హులకు పంపిణీ చేశారు.

## భట్టిప్రోలు మండలం – వెల్లటూరు గ్రామం

వేమూరు శాసన సభ్యులు శ్రీ నక్కా ఆనంద బాబు గారు ఈ రోజు వెల్లటూరు గ్రామంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం

– అన్నదాత సుఖీభవ' ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గారు గ్రామంలోని అన్ని కాలనీల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రజలకు ప్రత్యేకంగా



రైతులకురాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.
రైతుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని, ప్రతి అర్హ రైతు కుటుంబానికి పథకాల ప్రయోజనాలు చేరేలా ఈ ప్రచారం చేపట్టినట్లు శ్రీ నక్కా ఆనంద బాబు గారు తెలిపారు.

**అన్నదాత సుఖీభవ పథకం ముఖ్యాంశాలు**

**-పథకం ప్రయోజనాలు**

రైతుల ఆర్థిక భద్రతకు నేరుగా మద్దతు
వ్యవసాయ వ్యయం తగ్గింపుకు తోడ్పాటు
పంట ఆధారితంగా రైతు కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం
-అర్హతలు
వ్యవసాయ భూమి కలిగి ఉన్న రైతు కుటుంబాలు
ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ పరిమితులు, ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి
-ఆర్థిక సాయం విధానం
ఇంటింటి ప్రచారం ద్వారా రైతుల వివరాలను సేకరించడంతో పాటు, కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న లాభాలు, సబ్సిడీలు, ఆర్థిక మద్దతు గురించి ప్రజలకు వివరించారు.
అర్హులైన రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నగదు బదిలీ (Direct Benefit Transfer) జరుగుతున్నట్లు పేర్కొన్నారు.
ఇప్పటికే అందించిన ఆర్థిక సాయం
-మొదటి విడత : రూ.7,000
-రెండో విడత : రూ.7,000
మొత్తం :రూ.14,000 అర్హులైన రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయబడింది.
-ప్రతి అర్హ రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోంది.
వేమూరు నియోజకవర్గంలోని ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలుస్తూ, 'అన్నదాత సుఖీభవం' లక్ష్యాన్ని సాధించే దిశగా పథకం వేగంగా అమలవుతున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండలానికి చెందిన రైతులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా కూటమి పాలన

తాడేపల్లి / అమరావతి:- బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాలన సాగిస్తున్నామన్ని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దొమ్మర సామాజిక వర్గీయులను దొర వంశగా సంభోదించాలని పేర్కొంటూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ఆ సామాజిక వర్గీయులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు



తీసుకుంటున్నామన్నారు. వాల్మీకి, వడ్డే ఓబన్న, సర్దార్ గౌతు లచ్చన్న జయంతులను రాష్ట్ర పండుగలుగా నిర్వహించామన్నారు. శాశ్వత రాష్ట్ర పండుగగా భక్త కనకదాస

జయంతిని నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఈ క్రమంలోనే దొమ్మరల ఆత్మగౌరవం పెంపొందించేలా ఆ సామాజిక వర్గీయులు దొర వంశగా పేర్కొంటూ జీవో జారీచేశామన్నారు. బీసీ భవన్ల నిర్మాణానికి నిధులు వెచ్చిస్తున్నామన్నారు. అమరావతిలో అన్నికులాలకు భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహా గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత బడ్జెట్ లో బీసీల అభ్యున్నతి కోసం రూ.47 వేల కోట్లుకు పైగా నిధులు కేటాయించామన్నారు. త్వరలోనే బీసీ కుల వృత్తులకు ఆర్థిక దన్ను లభించేలా ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ఈ పథకం ద్వారా బీసీ కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తామన్నారు. బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే బీసీ అభ్యర్థులకు రెండో విడత ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ను వచ్చే నెల 14వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇలా అన్నివిధాలా బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అంతకుముందు మంత్రి సవితతో దొమ్మర(దొర వంశ సామాజిక వర్గీయులు) మాట్లాడుతూ, దూషణలు, ఘర్షణల సమయంలో తమ కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం వల్ల తమ సామాజిక వర్గీయులు ఎంతగానో కుమిలిపోయేవారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే విషయం ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. అధికారంలోకి రాగానే, దొమ్మరకు బదులు గౌరవప్రదంగా సంభోదించేలా జీవో తీసుకొస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, దొర వంశ(దొమ్మర)గా పేర్కొంటూ కూటమి ప్రభుత్వం జీవో తీసుకురావడంపై వారు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం మంత్రి సవితను కలిసిన దొర వంశ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొర వంశ(దొమ్మర) సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.జారీచేసిన వారు : రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యుల వారి కార్యాలయం

# తెలుగు సంప్రదాయ స్ఫూర్తిని ప్రపంచానికి చూపే ఉత్సవాలు ఇవే”

## – పల్నాటి వీరుల ఉత్సవాల్లో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ







కారంపూడిలో రాష్ట్ర స్థాయి ఎడ్లపందాలకు శుభారంభం – ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

“వీరుల గాధలు, పందేల సంస్కృతి రైతు బలాన్ని ప్రతిబింబిస్తాయి” – జీవీ

పల్నాటి గర్వోత్సవాల్లో జీవీ, జూలకంటి బ్రహ్మారెడ్డి, అరవింద్ బాబు. పాల్గొనడంతో వేడుకలకు మరింత శోభ

కారంపూ:- పల్నాటి వీరుల ఉత్సవాల్లో పాల్గొని ఎడ్ల పందాలను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ.

మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడిలో మూడవ రోజు ఘనంగా నిర్వహించిన పల్నాటి వీరుల ఉత్సవాల్లో ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవీ ఆంజనేయులు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ప్రాంతీయ సంప్రదాయాలకు ఆదర్శప్రాయమైన ఈ మహోత్సవాలలో భాగంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పందేలు జీవీ ప్రత్యేకంగా ప్రారంభించారు.

పల్నాటి పురాణ గాధల్లో, గ్రామీణ అస్తిత్వంలో, కారంపూడి ప్రాంతీయ వారసత్వంలో ఎడ్ల పందాలకు ఉన్న ప్రత్యేకతను గుర్తు చేస్తూ, పండుగకు భారీ సంఖ్యలో ప్రజలు, రైతులు, యువత హాజరయ్యారు.పల్నాటి వీరుల ఉత్సవాలు మన చరిత్ర గర్వాన్ని,

రైతు బలాన్ని, తెలుగు సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబిస్తాయి. ఎద్దుల పందేలు అనేవి కేవలం క్రీడలు కాదు. ఇవి రైతు సొంత గౌరవం, శ్రమ, కష్టపడి పెంచిన పశువుల శక్తిని ప్రపంచానికి చూపించే వేదిక. "యువతలో ధైర్యం, క్రీడాస్ఫూర్తి, టీమ్ స్పిరిట్ పెంపొందించే ఇలాంటి ఉత్సవాలను ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది. "పాల్గొనే రైతు సోదరులు, ఎద్దుల యజమానులు ఎంతో శ్రమించి పందాలలో పాల్గొంటారు. వారు అందరూ అభినందనీయులు." అలాగే పల్నాటి గర్వానికి ప్రతీకగా నిలిచిన వీరుల గాధలను తరతరాలుగా యువతకు చేరవేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఇటువంటి సాంప్రదాయ క్రీడలు గ్రామీణ కులచరిత్రను సంరక్షిస్తాయని. రైతు–పశుసంవర్ధక రంగానికి ఇలాంటి ఉత్సవాలు ఉత్సాహం నింపుతాయని. నాగరికత అభివృద్ధి చెందుతున్నా పరంపరలు నిలిచి ఉండాలని. ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని. స్పష్టం చేశారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ,నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు, పల్నాటి వీరుల ఉత్సవ కమిటీ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు. విశేషంగా పాల్గొని ఉత్సవాలకు మరింత శోభను తెచ్చారు.

## అన్ ఆథరైజ్డ్ లేఅవుట్ల యజమాని పట్ల అత్యుత్సాహం చూపిన టౌన్ ప్లానింగ్ అధికారులకు చెక్ పెట్టిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు.



ప్రత్తిపాడు రూరల్ :- రెడ్డిపాలెం నందు గత 30 సంవత్సరాలుగా 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డుకి దగ్గర ప్రభుత్వ స్థలంలో ఎస్సీ ఎస్టీ,ఎస్టి, నివసిస్తున్నారు. వారి ఇళ్లను కూల్చివేస్తే భారీగా డిమాండ్ ఉంటుందని కుటలియత్నం చేసిన లేఅవుట్ యజమానులు. కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కుమ్మక్కై కోర్టుకి తప్పుడు సమాచారం ఇచ్చి, ఉత్తర్వులు పొందారు. దానిపై కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు సరైన కౌంటర్ వేయకుండా అన్ ఆథరైజ్డ్ లేఅవుట్ల యజమానులతో కుమ్మక్కయ్యారు. దీ ని తో పేదల ఇళ్లను జేసీబీ, లతో కూల్చడానికి సిద్ధపడి వెళ్లారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు హుటాహుటిన ఎమ్మెల్యే గారు చేరుకొని రికార్డులను పరిశీలిస్తాం, కమిషనర్ గారితో మాట్లాడి కూల్చివేతలను ఆపండి అని చెప్పారు. ఈరోజు 12 గంటలకు మున్సిపల్ కార్పొరేషన్ నందు కమిషనర్ పులి శ్రీనివాసులు, తదితర అధికారులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ విషయంలో పూర్తిస్థాయిలో అధికారులు పరిశీలన చేసిన తర్వాత అన్ ఆథరైజ్డ్ యజమానులకు దీనికి సంబంధం లేదని వారు కోర్టుకి తప్పుడు సమాచారం ఇచ్చారని తేల్చడంతో స్థానిక పేదలుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, లు ఊపిరి పీల్చుకున్నారు. వారికి భద్రత కల్పించినందుకు గౌరవ ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన బాధిత కుటుంబాలు మరియు గ్రామస్తులు.

## 32వ వార్డ్ లో సిసి రోడ్డు ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ..



వినుకొండ :-వినుకొండ శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో పరుగులు తీస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవీ. ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 32వ వార్డులో నూతనంగా నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. గత వైసిపి హయాంలో వార్డుల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని,

ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి వార్డుల్లో ప్రజలకు మౌలిక వసతులు కనిపిస్తూ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. 31,32 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి పైపులైను ఏర్పాటుకు 2.49 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగినదన్నారు. కార్యక్రమంలో 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రం నుండి వరి ధాన్యం సేకరణ!...



పెదకాకాని:-పెదకాకాని మండలంలోని తక్కెలపాడు రైతు సేవ కేంద్రం నుండి వరి ధాన్యం సేకరణలో భాగంగా మొట్టమొదటి ధాన్యం లోడును భార్గవ సాయి రైస్ మిల్లు నకు పంపించడం జరిగినది తక్కెలపాడు గ్రామ రైతు కాపూరి శివన్నారాయణ కు సంబంధించిన 38 క్వింటాళ్ల వరి ధాన్యమును గుంటూరు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీ ఎన్ మోహన్ రావు మరియు పెదకాకాని తహసీల్దార్ శ్రీ కృష్ణ కాంత్ గారి సారధ్యంలో పంపించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రమణ కుమార్,గ్రామ నాయకులు మల్లికార్జున రావు గారు పాల్గొనినారు.రైతులు ఎవరైనా వరి ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్మదలుచుకుంటే ధాన్యంలో 17% తేమ ఉండేటట్టు వరకు చూసుకొని సంబంధిత రైతు సేవ కేంద్రం ని సంప్రదించిన ధాన్యం సేకరించబడును.

# పది రోజుల సి ఆర్ టి (క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్) ముగింపు కార్యక్రమం



ఏఎన్యూ:-ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీ మరియు ట్రిబుల్ ఈ బ్లాక్ లో గల ప్రొఫెసర్ వై ఆర్ హరి గోపాల్ రెడ్డి సెమినార్ హాల్ నందు పది రోజుల సి ఆర్ టి (క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్) ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధర్ రావు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బీటెక్ చదివిన విద్యార్థులలో చాలా కాంపిటీషన్ ఉందని వాటిని అధిగమించి ఉద్యోగ అవకాశాలు సాధించాలంటే విద్యార్థులకు ఇ లాంటి శిక్షణ ఎంతో అవసరమని శిక్షణతో పాటు సాధన కూడా చేయాలని తెలిపారూ ఎలన్ మాస్క్ టెస్లా సీఈవో ,సత్య నాదెండ్ల మరియు ఇలాంటి ఎంతోమంది సీఈవోలు ఎంతో ఉన్నత శిఖరాలకు అధిరోహించారని వారిని ఆదర్శంగా తీసుకొని సమయాన్ని వృధా చేయకుండా సాధనకు ఉపయోగించుకోవాలని విద్యార్థినీ విద్యార్థులను సూచించారు .మరో అతిధి వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ రామినేని శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ తీసుకున్న విద్యార్థులు ఆప్టిట్యూడ్ మరియు రీజనింగ్ పై పట్టు సాధించారని తమ సాఫ్ట్ స్కిల్స్ ను మెరుగుపరుచుకున్నారని వీటి ద్వారా రానున్న ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటారని అవసరమైన మేరకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు యూనివర్సిటీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ లింగరాజు మాట్లాడుతూ ఈ శిక్షణ విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని వర్సిటీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ట్రీమ్ ప్యాంట్ ట్రైనింగ్ సొల్యూషన్స్ సీఈవో శ్రీధర్ జలపాటి. ఇంగ్లీష్ ట్రైనర్ గోపి.

# సీఎం సహాయ నిధి పేదల పాలిట ఆపద్భాండవం..



ఆర్థిక సంక్షోభంలో కూడా ఏడాదిన్నర కాలంలోనే 3.5 కోట్ల రూపాయల చెక్కులు ఇచ్చాము.

నందిగామలో 67 మంది లబ్ధిదారులకు 34.34 లక్షలు.

నందిగామ, నవంబర్ 29: ఆర్థిక సంక్షోభాల మధ్య కూడా పేదల పరిస్థితులపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం, ఏడాదిన్నర కాలంలోనే సీఎం సహాయ నిధి ద్వారా మూడున్నర కోట్ల రూపాయల చెక్కులను ప్రజలకు అందజేసింది. ఈ క్రమంలో శనివారం నందిగామ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను 67 మంది లబ్ధిదారులకు గాను 34,34,792 రూపాయలు నేరుగా అందజేశారు. కూటమి నేతలతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారికి శ్రీమతి తంగిరాల సౌమ్య గారి కార్యాలయంలో జరిగింది. పేదలు, వికలాంగులు, వృద్ధులు, సామాన్య ప్రజలు తదితరులకు ఈ సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం తన సంక్షోభ నిర్వహణా సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. "ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి ఉంది. ఆర్థిక కష్టాలు ఉన్నా, సీఎం సహాయ నిధి ద్వారా ప్రతి అవసరానికి సహాయం చేస్తాము" అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ చెప్పారు.నందిగామ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారి కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు ఈ సహాయానికి సంతోషం వ్యక్తం చేస్తూ,కూటమి ప్రభుత్వానికి,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, కూటమి సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు,డీసీ చైర్మన్లు,స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సంఘటన ప్రజల్లో ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని మరింత పెంచినట్లుగా కనిపిస్తోంది.

# డిప్యూటీ ఎంపీడీవో రమణకు ఘన సత్కారం

కోరంగి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతి పై తాళ్లరేవు మండలం డిప్యూటీ ఎంపీడీవో గా వెళ్ళిన వి. జే. వి. రమణ కు కోరంగి పంచాయతీలో ఘన సత్కారం జరిగింది. పంచాయతీ సర్పంచ్ పెయ్యల మంగేష్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో కార్యదర్శిగా రమణ పంచాయతీ అభివృద్ధికి విశేష సేవలు అందించారని పలువురు కొనియాడారు. ఆయన ఉన్నత ఉద్యోగాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పంచాయతీ పరిపాలన సజావుగా సాగేందుకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, పాలకవర్గానికి, పంచాయతీ, సచివాలయ సిబ్బందికి, స్కీం వర్కర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రమణను ముందుగా పంచాయతీ సర్పంచ్ మంగేష్ ఆధ్వర్యంలో పాలకవర్గం, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

అనంతరం టేకుమూడి లక్ష్మణరావు, పొన్నమండ రామలక్ష్మి, నడింపల్లి వినోద్, సతీష్ రాజు, ఉప సర్పంచ్ కామాడి భైరవమూర్తి, సొసైటీ అధ్యక్షులు బాబి, కొప్పిశెట్టి చంటి, మండల తెదేపా అధ్యక్షులు దూలిపూడి వెంకటరమణ తదితరులు శాలువ కప్పి, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోతుల రత్నకుమారి, కోరంగి మాజీ సర్పంచ్ బర్రె బుజ్జి బాబు, మాజీ ఎంపీటీసీ వైదాడి శ్రీనివాస్, మండల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు? వెంకయ్య మరో షాకింగ్..!

తెలుగు రాష్ట్రాల్లో మాతృభాష తెలుగుపై మమకారం చూపించే ప్రముఖుల్లో టాప్ లో ఉండే మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మరోసారి భాషపై తన అభిమానం చాటుకున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో చదువుకుంటున్న విద్యార్థులు సైతం ఇంగ్లీష్ పై మక్కువ పెంచుకుంటున్న తరుణంలో ఇరు రాష్ట్రాలమ ముఖ్యమంత్రులకు ఆయన ఇవాళ ఓ కీలక సూచన చేశారు. దీంతో తెలుగు నేర్చుకునేందుకు సిగ్గుపడుతున్న వారికి షాక్ తగిలినట్లయింది.తెలుగు చదువుకుంటేనే తెలుగు రాష్ట్రాల్లో ఉద్యోగాలు ఇవ్వాలని ఇరు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఇవాళ సూచించారు. బందరు కృష్ణా యూనివర్శిటీలో జరుగుతున్న కృష్ణాతరంగ్- 2025 కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఇవాళ తెలుగు భాషను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి తరం విద్యార్థులు తెలుగును నిర్లక్ష్యం చేస్తుండటాన్ని వెంకయ్య తప్పుబట్టారు. తాజాగా రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని ఇద్దరు సీఎంలకు తాను



సూచించినట్లు వెంకయ్యనాయుడు వెల్లడించారు. దీనికి వారు అంగీకరించినట్లు తెలిపారు. భారతీయ భాషల్ని కాపాడాలని ప్రధాని మోడీ ఆలోచిస్తున్నట్లు వెంకయ్య తెలిపారు. గతంలో ఆంగ్లేయులు వారి భాషను అధికార భాషగా మార్చి మనల్ని పాలించారని, మనం తెలుగువాళ్లం కాబట్టి తెలుగును పాలనా భాషగా చేయాలని వెంకయ్య సూచించారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, మెడికల్ కోర్సులు సైతం మాతృభాషల్లో బోధించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని వెంకయ్య వెల్లడించారు. మన వాళ్లు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మరీ మాట్లాడతారని, ఆంగ్లంలో మాట్లాడితేనే గొప్ప అని అనుకుంటున్నారని వెంకయ్య ఆక్షేపించారు. కానీ ముందు మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలని విద్యార్థులకు వెంకయ్య సలహా ఇచ్చారు.

# మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన - ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ!...

వినుకొండ:- వినుకొండలోని జాషువా కళా ప్రాంగణం నందు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు 15 సంవత్సరాల బంగారు పాలన పూర్తి అయిన సందర్భంగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు.పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కార్మికులను గౌరవించి, వారి సేవలను గుర్తించడంలో భాగంగా ఈ కార్యక్రమం







నిర్వహించడం జరిగింది.జీవీ మాట్లాడుతూ, సమాజంలో మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు మున్సిపల్ అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం

- ఒకటో తేదీన పింఛన్ల పండుగ
- అవ్వతాతల కళ్లలో ఆనందం చూస్తున్నాం
- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు:–ఒకటో తేదీ వచ్చిదంటే అవ్వతాతలు, వితంతువులు, దివ్యాంగుల చిరునవ్వులు కనిపిస్తాయని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను వారి ఆత్మ గౌరవాన్ని కాపాడుతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక 12 డివిజన్ లోని అహ్మద్ నగర్, ఆరో డివిజన్లోని రాజావారి తోటలో సోమవారం ఉదయం సచివాలయ ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవ్వతాతలను ఎమ్మెల్యే నసీర్ ఆప్యాయంగా పలకరించారు. ఒకటో తేదీన ఇంటికి పెద్ద కొడుకులా సీఎం చంద్రబాబు నాయుడు డబ్బులు పంపిస్తున్నారయ్యా అని అవ్వతాతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ శకం నడుస్తోందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమం పరుగులు తీస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో పింఛన్ తీసుకునే వారు మరణిస్తే తిరిగి మళ్లీ ఇవ్వడానికి ఆరు నెలలపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. పింఛన్ తీసుకుంటూ భార్యాభర్తల్లో ఒకరు మరణిస్తే స్పౌజ్ కింద భాగస్వామికి మరుసటి నెల నుంచే అందిస్తున్నామని వెల్లడించారు. గత జగన్ ప్రభుత్వంలో నాలుగేళ్లకు కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ పెంచారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు ఒక్కసారి పెంచిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చిష్తి, హాఫీజ్, అబ్దుల్ సలీం, దుర్గ, బద్రి, యస్ యస్ పి జాద, అన్వార్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ వర్సెస్ లోకేష్.. ప్రజల సొమ్ముతో జల్సాలు చేసిందెవరు?

ఏపీ రాజకీయాలలో విమాన ప్రయాణాల ఖర్చు అంశం హాట్ టాపిక్ అయింది. ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పదవీకాలంలో విమాన ప్రయాణాల కోసం రాష్ట్ర ఖజానా నుండి ఏకంగా 222 కోట్లు ఖర్చు చేసినట్టు తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున టార్గెట్ చేస్తోంది. జగన్ వర్సెస్ లోకేష్ రగడతో ప్రజల సొమ్ముతో జల్సాలు చేసిందెవరు? అన్నది చర్చనీయాంశం అయ్యింది.వైసీపీకి టీడీపీ రివర్స్ కౌంటర్ మంత్రి నారా లోకేష్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని వైసిపి టార్గెట్ చేసిన క్రమంలో తెలుగుదేశం పార్టీ తాజాగా వైసీపీకి రివర్స్ కౌంటర్ ఇచ్చింది. ఇటీవల వైసిపి నారా లోకేష్ వీకెండ్స్ లో తరచుగా హైదరాబాద్ వెళు తున్నారని, దీనికోసం చార్టర్డ్ విమానాలను వాడుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వైసిపి నారా లోకేష్ లక్ష్యంగా చేసుకొని ఆరోపణలు చేసింది.లోకేష్ పర్యటనలకు శాఖాపరమైన ఖర్చుపై క్లారిటీ అయితే ఈ ఆరోపణల నేపథ్యంలో కొడమల సురేష్ అనే వ్యక్తి ఆర్టిఐ ద్వారా లోకేష్ విమాన ప్రయాణ ఖర్చుల వివరాల

సమాచారం కోసం ఆర్టిఐ కు దరఖాస్తు చేయగా, లోకేష్ పర్యటనలకు శాఖా పరంగా ఎటువంటి ఖర్చులు చెల్లించలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. లోకేష్ ఖర్చులు ఇందులో నుండే సమాచార సాంకేతికత, రియల్ టైం గవర్నెన్స్, ఉన్నత విద్య, నైపుణ్య అభివృద్ధి వంటి కీలకమైన శాఖలను నిర్వహిస్తున్న మంత్రి లోకేష్ తన 77 హైదరాబాద్ ట్రిప్పులకు అయ్యే ఖర్చులను తన సొంత జేబు నుండి ఖర్చు చేసుకున్నట్టు దానికోసం ప్రభుత్వ నిధులను ఇవ్వలేదని పేర్కొంది. ఈ విషయమై వైసీపీ చేసిన ఆరోపణలను ఆర్టిఐ ఇచ్చిన సమాచారంతో టార్గెట్ చేస్తున్న టిడిపి, వైసిపి వాదన అవాస్తవమని కొట్టిపారేసింది. జగన్ జల్సాల ఖర్చులు రూ. 222.85 కోట్లు: టీడీపీ టార్గెట్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రయాణ ఖర్చుల కోసం ఎంత ఖర్చు చేశారో తాజాగా కొత్త గణాంకాలు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ పత్రాల ప్రకారం వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 నుండి 2024 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హెలికాప్టర్, విమాన ప్రయాణాల కోసం రూ. 222.85 కోట్లను ప్రజా నిధుల నుండి ఖర్చు చేసినట్టు పేర్కొంది. టిడిపి, వైసిపిల మధ్య రాజకీయ రగడ ఈ వ్యాఖ్యల పైన స్పందించిన వైసిపి తండ్రి చంద్రబాబు లేకపోతే లోకేష్ మంత్రి అయ్యేవాడు కాదని విమర్శలు గుప్పించింది. అబద్దాలను ప్రచారం చేయడం వల్ల లోకేష్ ప్రావీణ్యం సంపాదించారని టార్గెట్ చేసింది. తండ్రి చంద్రబాబు భారత రాజకీయాల్లో అబద్దాలకు ఛాంపియన్ అంటూ పేర్కొంది. ప్రతిరోజు కనీసం ఒక్క అబద్ధాన్ని పోస్ట్ చేయకుండా చంద్రబాబు లోకేష్ నిద్రపోలేరు అనేది నిజమేనా? అంటూ చంద్రబాబును, లోకేష్ ను టార్గెట్ చేస్తుంది. ప్రస్తుతం ఈ వివాదం టిడిపి, వైసిపి ల మధ్య రాజకీయ రగడకు కారణమైంది.



# దొంగకు జగన్ క్లీన్ చిట్? ఆయన వ్యాఖ్యల వెనుక మర్మమేంటి?

తిరుమల శ్రీవారి ఆలయంలోని పరకామణీలో జరిగిన అవకతవకలు, చోరీ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే, ఈ కేసులో నిందితుడిగా ఉన్న రవికుమార్ వ్యవహారాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమర్థించిన తీరు ఇప్పుడు అంతకంటే పెద్ద చర్చనీయాంశంగా మారింది. కలియుగ దైవం సన్నిధిలో జరిగిన అపచారాన్ని ఖండించాల్సింది పోయి, అదొక చిన్న విషయం అన్నట్లుగా జగన్ మాట్లాడడం రాజకీయ వర్గాల్లోనే కాకుండా, సామాన్య భక్తుల్లోనూ విస్మయం కలిగిస్తోంది. పరకామణీలో పనిచేసిన రవికుమార్ శ్రీవారి హుండీ కానుకలను అపహరించారన్నది ప్రధాన ఆరోపణ. అయితే, ఈ విషయంపై జగన్ తనదైన శైలిలో స్పందించారు. రవికుమార్ తన ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని, అంత మంచి పని చేసిన వ్యక్తిని వేధించడం సరికాదన్న ధోరణిలో మాట్లాడారు. దీనిపై అనేకమంది ఆశ్చర్యపోతున్నారు. దొంగతనం బయటపడ్డాక, జైలు శిక్ష తప్పించుకోవడానికో లేదా రాజీ కోసమో ఆస్తులు రాసిస్తే.. ఆ దొంగ దాతగా మారిపోతాడా? అన్నదే వారి ప్రశ్న. దొంగతనాన్ని, దొంగను సమర్థించేలా ఒక మాజీ సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడడం నైతిక విలువలకు పాతర వేయడమేనని పలువురు మండిపడుతున్నారు. తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని కోరాల్సింది పోయి, వారిని వెనకేసుకు రావడం వెనుక ఆంతర్యం ఏమిటన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.



# "అన్నింటా...తానై!"

డా. కే.వీ.ఆర్.కే.శర్మ, పి.హెచ్.డి.
జర్నలిస్టు

హలం పట్టి అహోరాత్రులూ కష్టపడుతూ, యిటు ప్రజలూ, అటు ప్రభుత్వాలూ చూసీచూడనట్లు సీతకన్నువేస్తున్నా, పాలకులు తమ అరాచక రాజకీయాలకు బలి తీసుకుంటున్నా, నోరు మెదపక, తనూ, తన కుటుంబమూ మెతుకు కతకకపోయినా, గిట్టుబాటుధర లేక, అప్పులవాళ్ళ అదిరింపులు, బెదిరింపులతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తూ, పరువుకోసం పాకులాడుతూ, తల్లి భూమాత మీదున్న మమకారాన్ని వదులుకోలేక, పదిమందికీ అన్నంపెడుతూ బ్రతికించేవాడు నాడూ, నేడూ రైతు మాత్రమే! ఆయుధం పట్టి తమ ప్రాణాలను సైతం ఫణంగాపెట్టి, ప్రాణవాయువు (ఆక్సిజన్) కూడా సరిగా అందని అతి క్లిష్టమైన, కష్టమైన ప్రదేశాల్లో, తన భద్రత గమనించక, మన భద్రతకై, దేశ సరిహద్దులలో కాపలా కాస్తూ, దేశ భద్రతే ఏకైక లక్ష్యంగా, ఆ లక్ష్య సాధనలో తమ భార్యాబిడ్డలను కూడా లక్ష్య పెట్టకుండా, పోరాడే యోధుడే సైనికుడు. అన్నిటికంటే ముఖ్యంగా దేశంలో శాంతి, సామరస్యాన్ని కాపాడుతూ, దేశ భద్రతను కాపాడే బాధ్యత సైనికుడి కర్తవ్యమైతే, సమగ్రతను కాపాడే బాధ్యత రాజకీయ నాయకుడిది. కానీ, ఎంతమంది రాజకీయ నాయకులు తమ వారసత్వ రాజకీయాల కోసమో, వ్యక్తిగత, వ్యాపార ప్రయోజనాలకోసమో, కులమతాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారో సమాజం గమనిస్తూనే ఉంది. ఏఏ రాజకీయ పార్టీలు తమ ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఒక కులాన్నో, మతాన్నో బుజ్జగిస్తూ మచ్చిక చేసుకొనే ప్రయత్నాలు చేస్తూ, దేశ సమగ్రతను, భవిష్యత్తును భ్రష్టు పట్టిస్తున్నారనేది వేరే చర్చ. అదే సైనికుడు మాత్రం అందరికీ సురక్షితమైన వాతావరణాన్ని కల్పించే బాధ్యతను ఎటువంటి వైషమ్యాలకు లోనుకాకుండా తీసుకుంటాడు. సరిహద్దు కాపలాతోపాటు, అత్యవసర పరిస్థితులు, ఉపద్రవాల్లోకూడా మనకుటుంబ సభ్యునివలే ఎల్లప్పుడూ వెంటే, వెన్నంటే ఉంటాడు. మనల్ని కాపాడుకుంటూ, అపసరమైతే, తన ప్రాణాలను సైతం ఒడ్డడానికి వెనుకాడని యోధుడు. వారు ఆయుధాల వినియోగంలో శిక్షణ పొందిన సాయుధ తీవ్రవాద దళాలతో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడే పోరాట నైపుణ్యాలుకలిగి, ఆధునిక సైనిక, అస్త్రశస్త్రాలతో దేశ సామర్థ్యానికి వెన్నెముకగా ఉండే త్యాగధనుడు. సాయుధ పోరాటాలలో శత్రువులను నిర్వీర్యం చేసే యొధులుగానూ, అవసర సమయాల్లో శాంతి పరిరక్షకులుగానూ, రక్షకులు గానూ కూడా వారు సేవలు అందిస్తారు. కలం పట్టినవాడు కవి లేదా రచయిత. రాయడానికి భాషతో పరిచయం మాత్రమే చాలదు. ఆ భాషలో మనసుండాలి, భావావేశం ఉండాలి, స్పందించే తత్వముండాలి. దాన్ని మనం గూగుల్ నుండి పొందలేము. భావావేశంతో మాత్రమే భావుకత ఉత్పన్నమవుతుంది. అది ప్రతి వ్యక్తిలోనూ అంతర్లీనంగా ఉండి, అంతర్గతంగా ప్రవహించే విద్యుత్తు వంటిది. దాన్ని వెతికి పట్టుకుని, మనంతట మనమే వృద్ధి చేసుకోవాలి. మన ఆకలి, ఒకరు తింటే తీరదు కదా! అలానే, భావావేశం అనేది వ్యక్తిగత విషయం. అది వ్యక్తివ్యక్తికీ మార్పు చెందుతూ ఉంటుంది. కొన్ని వందల పుస్తకాలనూ, మరికొన్ని వందల వ్యాసాలనూ రాసినంత మాత్రాన రచయితలు కాగలుగుతారేమో కానీ, మనోభావకుడు కాలేడు. మనోభావుకత లేకుండా రాసేవి వాక్యాలు మాత్రమే అవుతాయి. భావుకతో రాసిన ప్రతివాక్యం తదనంతర కాలంలో ఒక మహాకావ్యంగా ప్రసిద్ధి చెందుతుంది. అందుకు నిలువెత్తు నిదర్శనం మహాకవి శ్రీశ్రీ వ్రాసిన, 150 పేజీలు కూడాలేని ఒక మహాద్గ్రంథం 'మహాప్రస్థానం'.

గురువాక్యోపనిషత్ వివరించినట్లు శ్లోః ద్రష్ట దర్శన దృశ్యానాం విరామో యత్రవాల భేత్ః దృష్టిస్తత్రైవ కర్తవ్యా ననాసాగ్రావలోకనే ః

దైవం మన చుట్టూ ఉంది, మనల్ని చూస్తూ ఉంది. చూసేవాడు (ద్రష్ట), చూసే విధానం(దృష్టి), చూడబడేది (దృశ్యం) ఇలా వివిధ రూపాలలో విలసిల్లే సృష్టిగా చూడబడుతున్నదీ, వాటన్నిటి వెనుకా ఏ రూపమూ లేని చైతన్యంగా విలసిల్లుతున్నదీ అదేబీ ఏ రూపమూ లేని ఆ దివ్యత్వమే పరమాత్మ. ఈ తత్వాన్ని తానై అనుభవించటమే అద్వైతం. అనగా, ద్రష్ట, దర్శనం, దృశ్యం %-% ఈ మూడు కలిస్తే అద్వైతం. అద్వైతం అంటే రెండు కానిది. అనగా, జీవాత్మ పరమాత్మ వేరుకాదుబీ జీవాత్మలోనే పరమాత్మను, పరమాత్మలోనే జీవాత్మను చూసుకుంటూ, జీవాత్మనే పరమాత్మగా భావించడం. ఈ విధంగా చూచినట్లైతే, ప్రతి జర్నలిస్టూ ఒక అద్వైతే! తనువేరు, సమాజంవేరు అనుకునేవాడు జర్నలిస్టు కాజాలడు. తనలో సమాజాన్ని చూచుకుంటూ, సమాజంలో తనని చూచుకుంటూ, తానే సమాజం, సమాజమే తానుగా భావించే నిఘూర్హైన వజ్ర సమానుడే జర్నలిస్టు. జర్నలిస్ట్ అంటే, యిటు భావకునిలా సున్నితమైన కలమూ, అటు సైనికుని ఆయుధము లాంటి పదునైన పదమూ, ఏక చేత పట్టి రాజకీయాలతో సంబంధం లేని నిష్పాక్షిక సామాజిక అద్వైత సైనికుడు. జర్నలిస్ట్ అంటే అక్షరాలను తూటాల్లా చేసుకుని, అవినీతి లొసుగులను బయటకులాగి, బట్టబైలుచేసే వేటగాడు. దేశ భద్రతా, ప్రజా చైతన్యం రెండిటినీ తన రెండు

కళ్ళులా భావించి, తాను కొవ్వొత్తిలా కరిగిపోతున్నా.... సమాజానికి చైతన్యపు వెలుగును ప్రసాదిస్తున్న దివ్యజ్యోతి. జర్నలిస్ట్ అంటే, పుంఖానుపుంఖాలుగా శతకోటి పుటలతో, వాక్యాలు మాత్రమే రాస్తే సరిపోదు. రాసిన ఒక వాక్యమైనా 'ఆత్మ' లోపించకుండా, సమాజాన్ని చైతన్య పరచి, ఆదిశగా నడిపించే దిక్సూచి, దివ్య శక్తి. కొందరు రాయకపోతే ఉండలేరు. కొందరికి ఎంత రాసినా రాయాలన్న దాహార్తి ఎంతకీ తీరదు. దానికి కారణం వారిలోనూ, వారి వార్త లోనూ 'ఆత్మ' లోపించటమే! అటువంటి వ్యాసాలు రాసినా, రాయకపోయినా ఒకటే! ఎందుకంటే, జర్నలిజంకు ప్రాణమైన సామాజిక స్పృహ, దృక్పథం లేని రాతలు ఎన్ని రాసినా అవి బ్రెయిన్ లెస్ రాతలతో సమానం. బ్రెయిన్ డెడ్ అయిన వారి అవయవాలు కూడా ఇంకొకరికి జీవాన్ని, జీవితాన్ని అందిస్తాయి, వారిలో చైతన్యం కల్పిస్తాయి. అదే, సామాజిక దృక్పథం, సామాజిక ప్రయోజనంలేని రాతలు సామాజిక విచ్ఛిత్తికి, నిస్తేజానికీ కారణమై, సంఘువిద్రోహకారులకు ఆయుధాలుగా మారే అవకాశంకూడా లేకపోలేదు. అందుకే, ఈపార్టీమీదో, ఆపార్టీమీదో ఎదో ఒకటి రాసేసి చేతులు దులుపుకుంటున్నారు. విషయజ్ఞానం, విషయాన్ని చక్కగా, సులభంగా స్పష్టంగా వివరించే లేదా వ్యక్తం చేసేటటువంటి లక్షణమైనది 'విస్పష్టత'. అటువంటి విస్పష్టమై నిర్ధారణలు లేకుండానే నేటి చర్చావేదికల్లో

దుమ్మెత్తి పోసేస్తున్నారు. ఏదోఒక గుడ్డ కాల్చి ఎదుటివారి మొహాన వేస్తే, దులుపుకోవడం వారి బాధ్యతగా వ్యవహరించడం ధర్మ విరుద్ధం. ఈవిధమైన వ్యాఖ్యానాలూ, రాతలు అందరూ చేస్తున్నారని, రాస్తున్నారని కాదు కానీ, కొందరుబీ ఆ కొందరి మూలంగా, అందరికీ తలలు ఎత్తుకోలేని పరిస్తితి. అందుకేనేమో నేటి వ్యవస్థలో జర్నలిస్ట్ అనగానే "కూర్చోండి, పిలుస్తాం!" అంటూ చిన్న చూపు చూస్తున్నారు, ఎన్ని గంటలైనా... ఆ పిలుపు రాదు. ఒకవేళ వచ్చినా, అది మొక్కుబడి పిలుపు మాత్రమే! కొంతమంది ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులైతే వారు చేసిన సామాజిక సేవలు

ఏమీలేకపోయినా, ఏవో ఉన్నవీ, లేనివీ కొన్ని విషయాలను చెప్పి, వాటిమీద అల్లికలు రాయమని కోరుతుంటారు. ఏవేవో విలువలనో, వలువలనో ఆశించి, ఒకవేళ రాసినా వాటిలో 'జీవం' ఉండదు. పైగా, అవి అవాక్కులు, చవాక్కులని చదువరులు యిట్టే పసిగట్టగలుగుతారు. ఆయా విషయాల మీద విశ్లేషకునికి సరైన అవగాహన, నిర్దిష్టమైన అభిప్రాయం ఉంటేనే, సరైన విశ్లేషణ చేయగలడు, ఆ విషయ వాస్తవరూపాన్ని ప్రజలకు చేర్చగలుగుతాడు. "మనం కోరుకున్నది కోరుకున్నట్టు రాయలేని వాడొక జర్నలిష్టా?" అని

పెట్టుబడిదారుడనుకోవచ్చు. కానీ, జర్నలిస్టుకి స్వేచ్ఛ ఉంటేనే, మంచి విషయగ్రహణ చేయగలడు. ఒక రైతు తన పొలంలో నాటిన ఒక చిన్న విత్తుని మొలకెత్తించడానికి తన శ్రమను అహోరాత్రం ఎలా ధారపోస్తాడో, అలాగే, పసిగట్టిన ఒక వార్తను సేకరించడానికి జర్నలిస్ట తన సర్వశక్తులూ వినియోగిస్తాడు. అటు రైతైనా, యిటు జర్నలిస్టైనా, యిద్దరిదీ బ్రతుకు పోరాటమే. ఒకనిది మంచిని బ్రతికించాలనే పోరాటం, యింకొకనిది బతుకు మెతుకు పండించాలనే ఆరాటం. రైతు బతుకు నీటి సమస్యల వెంట పరిగెడుతుంది, జర్నలిష్టు బతుకు సామాజిక సమస్యల వెంట పరిగెడుతుంది. ఒకనిది ఎప్పుడు ఏ విపత్తు వచ్చి, తనని ఇబ్బంది పెడుతుందో అన్న బాధబీ ఇంకొకనిది ఎప్పుడు ఏ ఆపద తనకు ముప్పు తెస్తుందో అన్న వత్తిడి. కానీ, ఆ ఇద్దరిలో ఉన్నది ఒక్కటే మొక్కవోని ధైర్యం, వెనుకడుగు వేయని సాహసం. తన చుట్టూ ఏమాత్రం అనుకూలంగా లేని పరిస్థితులలో కూడా, వాటిని తట్టుకుని, మొక్కవోని ధైర్యంతో శత్రువులను తుదముట్టించడానికి సైనికుడు ఏవిధంగా విజ్రుంభిస్తాడో, అలాగే, ఈ ఉరుకుల పరుగుల జీవితంలో కూడా, తన చుట్టూ ఎన్నెన్ని సమస్యలు, వత్తిళ్ళు చుట్టిముట్టినా, తట్టుకుని నిలబడి, సమాజంలో ఉన్న సమస్యలకి పరిష్కారం చూపించాలనే ధర్మబద్ధమైన ఆలోచనతో, చిత్తశుద్ధితో, నిరంతర తపనతో, సమాజానికి సవాలుగానో, ప్రశ్నగానో కనిపించిన ప్రతి విషయంలోనూ తన కోణాన్ని వెతుక్కుంటూ పయనించడం, అతని దైనందిక చర్యగా అలవాటు చేసుకుని, అతని వృత్తినే ప్రవృత్తిగా మలచుకున్న నిరంతర సత్యాన్వేషి జర్నలిస్టు. ఇలా ఆలోచిస్తూ, అన్వేషిస్తూ తన దైనందిన జీవన, జీవిత ప్రయాణం ప్రారంభించే సామాజికసైనికుడు ఈ సమాజంలో కేవలం జర్నలిస్టు మాత్రమే. జర్నలిస్టుది డ్యూటీ కాదు బాధ్యత. అందుకే మిగతా అన్ని ఉద్యోగాలకు ఎనిమిది గంటలే డ్యూటీ అయినా, జర్నలిస్టు గడియారంలోని సెకండ్ల ముల్లులా అవిశ్రాంతంగా 24 గంటలూ లోకం చుట్టు తిరుగుతూ, సమాజ శ్రేయస్సనే ఏకైక లక్ష్యంతోనే బ్రతికేస్తాడు. అందుకేనేమో, నిద్రపోయే వరకూ తాను లోకం చుట్టు తిరుగుతూ వుంటే, నిద్రలో కూడా, అతని మనస్సు సమాజం చుట్టూ, భూమి చుట్టూ తిరిగే చంద్రునిలా తిరుగుతూ ఉంటుంది. తాను అనుక్షణం పడే వేదనలో, తన మదిలో మెదిలే ఆలోచనల్లో, ఏ సామాజిక సమస్యలపై పెన్ను ఎక్కుపెట్టాలి? ఏ అక్రమాన్ని, అరాచకాన్ని ఎలుగెత్తి సమాజానికి చాటాలి? ఎలాంటి విశ్లేషణలు రాయాలి? కళ్ల ముందు కదులాడుతున్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకోని వచ్చేలా, వాటి పరిష్కార మార్గాలు ప్రజలకు స్ఫురించేలా, ప్రజలందరికీ అర్థమయ్యేలా, ప్రజా భాషలో ఎలా ప్రెజెంట్ చేయాలి? అని బుర్ర వేడెక్కిపోయేలా ఆలోచిస్తుంటాడు. ఇలా ఆలోచించీ, ఆలోచించీ సమాజం కోసం తన ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టేవాడు ఎవరైనా ఉన్నారంటే, అది కేవలం జర్నలిస్టు మాత్రమే! ఆ ఆలోచనలతో, తనకు తెలియకుండానే, తనకుతానుగా అనారోగ్యం పాలవుతాడు. అందరి గుండెచప్పుళ్ళు వినే తాను, తన గుండె

చప్పుడును మాత్రం వినలేక, ఆకస్మిక మరణాలకు చేరువవుతున్నాడు, తనను మాత్రమే నమ్ముకున్న కుటుంబాన్ని అనాథలుగా మారుస్తున్నాడు. అందుకే మిత్రులారా! మన జీవితాలను ఫణంగా పెట్టి, అనునిత్యం కొవ్వొత్తిలా సమాజానికి వెలుగులు చిమ్ముతూ, మన జీవితాన్ని మనమే కరిగించుకుంటూ, మన కుటుంబాలను అనేక ఆర్థిక అస్తిత్వాలకు గురిచేస్తున్న మనకు, ఆర్థిక స్వావలంబన చాలా అవసరం. మనం ఏదో ఒక కులానికో, మతానికో సంబంధించిన వారం కాదు. మనమందరం మానవతా వాదులం. మనల్ని కాపాడవలసిన, కాపాడుకోవలసిన బాధ్యత సమాజంతో పాటు ప్రభుత్వానిది కూడా. వయసులో ఉన్నప్పుడు తమ శ్రేయస్సుకంటే సమాజ శ్రేయస్సే ముఖ్యమని భావించి, కడుపు నిండా తిండి, కంటి నిండా నిద్ర లేని అనేక రోజులు గడపడం మూలంగా ఆరోగ్యాలు దెబ్బతిని, అవి వృద్ధాప్యంలో శాపంగా మారి, జీవశ్చవాల్లా జీవితాలను వెళ్లదీస్తున్న వృద్ధ జర్నలిస్టులకు ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ సౌకర్యం గౌరవ వేతన రూపంగా కల్పించి, గౌరవ చేయూతనీయడం, వృద్ధ జర్నలిస్టులకు ప్రయాణ రాయితీలు, ఆర్థిక వెసులుబాటు, తనతోబాటు కుటుంబీకులకు ఆరోగ్యబీమా సౌకర్యం, అంతేకాకుండా, ఒకసారి వెటరన్ జర్నలిస్టుగా అక్రిడేషన్ పొందిన వృద్ధ జర్నలిస్టులకు, ఆ అక్రిడేషన్ జీవిత కాలం వర్తించేవిధంగా చట్టభద్రత కల్పించడం వంటి చర్యలు తీసుకొనే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చే విధంగా జర్నలిస్టు సంఘాలు కృషి చేయవలసిన నైతిక బాధ్యత, అవసరం కూడా ఎంతైనా ఉంది. ఎందుకంటే, నేటి బాలలే రేపటి యువకులైనట్లు, నేటి యువకులే రేపటి వృద్ధులు. ఇది జీవనసంబంధమైన కాదనలేని ప్రక్రియ. నేటి నిర్ణయమే రేపటి మన రక్షణ. కార్యోన్ముఖ జర్నలిస్టు (%ఔశీతీఎఅఅస్త్ర జీశీబతీఞ్రీఱర్ం%) చిన్నారులకు సకాలంలో విద్యారంగపు ఫీజు రాయితీలు, తమతోబాటు కుటుంబీకులందరికీ ఆరోగ్యబీమా సౌకర్యం, ప్రయాణ రాయితీలు, ఆర్థిక వెసులుబాటు, యిండ్ల స్థలాలు మొదలైన సహాయ సహకారాలు అందించి, జర్నలిస్టు సమాజాన్ని ఆదుకోవాలని, తద్వారా సామాజిక శ్రేయస్సుకు దోహద పడాలని ప్రభుత్వాలను అభ్యర్థించడంలోనూ, విజ్ఞాపనలు అందజేయడంలోనూ ఆక్షేపణ లేదని నా వ్యక్తిగత అభిప్రాయం. జర్నలిజం జీవనది లాంటిది. నదులు ఎన్నిఉన్నా, అన్నిటి లక్ష్యం ఒకటేబీ ప్రజల దాహార్తిని తీర్చడం. అంతిమంగా సముద్రంలో మమేకవడం. అట్లనే, జర్నలిస్టులు కూడా, దారులు వేరైనా అందరి లక్ష్యం సామాజిక సమస్యలను ఎలుగెత్తి, సామాజిక రుగ్మతలు రూపుమాపేందుకు కృషి చేస్తూ, అంతిమంగా ఏక కంఠంతో సమాజం కొరకు మూలస్తంభంలా, దేవాలయాల్లో ధ్వజస్తంభంలా, సముద్రపుటొడ్డున లైటు స్తంభంలా, నిలిచి ప్రజలను అయోమయపు స్థితి నుండి, "అయ్యా... మేమున్నాం" అనే పరిస్థితికి నడిపించడం. బతకడం వేరు, జీవించడం వేరు. బ్రతకడంలో ప్రాణం మాత్రమే ఉంటుంది. అదే, జీవించడంలో సంతృప్తి, అనుభూతి ఉంటుంది, అదే ...మనం చేస్తున్నది!

**"సర్వేజనా....సుఖినో భవంతు! లోకానమస్తా.... సుఖినో భవంతు!!"**

# మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సభలో పాల్గొన్న మంత్రి లోకేష్

**మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ

–సమాజం మనకెంతో ఇచ్చింది బడి ద్వారా ఆ రుణాన్ని తీర్చుకునే అవకాశం ఉంది.

– క్లాస్ రూం నుంచే దేశ భవితను మార్చవచ్చని నమ్మిన వ్యక్తి సీఎం చంద్రబాబు

– విద్య వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకురావాలి%శ్రీ% ఈ వ్యవస్థను మరింతగా బలోపేతం చేయడానికి అందరూ కలిసి పని చేయాలి

– రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలి దీనికి విద్యా విధానం మెరుగవడం అత్యంత అవసరం

– చిన్నప్పుడు పేరెంట్ టీచర్ మీటింగ్ అంటే భయమేసేది

– విద్యా విలువలను పెంపొందించేందుకు చాగంటి కోటేశ్వరరావుతో ప్రవచనాలు ఇప్పించాం

– తల్లికి చెప్పలేని పనిని ఎప్పుడూ చేయకూడదని చాగంటి చెప్పారు.

– పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇది మన బాధ్యత

– పిల్లల కోసం%శ్రీ% పిల్లలకు అర్థమయ్యే విధంగా బాలల రాజ్యాంగం రూపొందించాం

– పిల్లలతో మాక్ అసెంబ్లీని నిర్వహించాము ఎమ్మెల్యేల కంటే అద్భుతంగా సమస్యలపై చర్చించారు

– మహిళలను కించపరిచే విధంగా కొన్ని వాడుక పదాలు ఉన్నాయి%శ్రీ% వాటిని ఎప్పుడూ వాడొద్దు%శ్రీ% దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలి

– గతంలో ఇంటి పనులు మహిళలే చేసే విధంగా పాఠ్యాంశాల్లో ఫొటోలు ఉండేవి

– మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటి పనులు మహిళలతో పాటు మగవారు కూడా చేస్తున్నట్టుగా ఫొటోలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాం

– క్లిక్కర్ టెక్నాలజీని అందుబాటులోకి తెస్తున్నాం%శ్రీ% పైలెట్ ప్రాజెక్టుగా భామిని మోడల్ స్కూల్లోనే అమలు చేస్తున్నాం




- ఫిన్లాండ్, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో విద్యా విధానాన్ని పరిశీలించేందుకు టీచర్లను, విద్యార్థులను పంపుతాం
- లీప్ యాప్ అందుబాటులోకి తెచ్చాం దీని గురించి తల్లిదండ్రులకు లీప్ యాప్ గురించి తెలియచెప్పేలా చేస్తాం
- పిల్లలు ఎలా చదువుకుంటున్నారోననే విషయాన్ని తల్లిదండ్రులు నేరుగా లీప్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు
- భారత దేశంలో ఆంధ్ర మోడల్ విద్యా విధానాన్ని రెండేళ్లల్లో తీసుకురావాలని సీఎం ఆదేశించారు దీన్ని నెరవెరుస్తామని హామీ ఇస్తున్నాను.
- డిప్యూటీ సీఎం నా వెనుకుండి నాకు సలహాలు ఇస్తున్నారు.
- విద్యా విధానంలో తీసుకురావాల్సిన మార్పులు, సంస్కరణలు, పిల్లలకు అందించే భోజనం వంటి అంశాల్లో నిత్యం చర్చించుకుంటాం
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, మేమంతా కలిసి టీమ్ వర్క్ తో పని చేస్తున్నాం
- ప్రభుత్వ పాఠశాలలంటే చిన్నచూపు వద్దు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చండి.. మట్టిలో మాణిక్యాలను వెలికి తీద్దాం.

# పిజిఆర్ఎస్ కు ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలు పునరావృతం

గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలు పునరావృతం కాకుండా నిర్దేశిత గడువు మేరకు పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 21 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా మేయర్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారం తేలికవుతుందని పేర్కొన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. ప్రతి విభాగంలో




పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 21 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 6, ఇంజినీరింగ్ విభాగం 8, రెవెన్యూ విభాగం 5, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి 2 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, డిప్యూటీ సిటి ప్లానర్ సూరజ్ కుమార్, ఎస్ఈ(ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# నాలుగు రోజుల హాండ్స్ ఆన్ పవర్ బి ఐ పవర్ షాప్ కార్యక్రమం ముగింపు!...




ఏఎన్యూ :-ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సివిల్ మరియు మెకానికల్ బ్లాక్ నందు గల టిసిఎస్ ఆన్లైన్ సెంటర్లో మైక్రోసాఫ్ట్ మరియు కొనిక్ సొల్యూషన్స్ నాలుగు రోజుల హాండ్స్ ఆన్ పవర్ బి ఐ వర్క్ షాప్ ముగింపు కార్యక్రమమునకు వర్సిటీ రిజిస్టర్ ఆచార్య జి సింహాచలం ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్ అందించే స్పాన్సర్ పవర్ బి ఐ ట్రైనింగ్ స్టూడెంట్ కు స్కిల్స్ ను మెరుగుపరుచుకునేందుకు ఉపయోగ పడిందని దీని ద్వారా వారి వారి విభాగాలలో దీనిని అన్వయించుకొని దానిమీద ప్రాక్టీస్



చేయాలని తెలిపారు. దీని ద్వారా విద్యార్థిని విద్యార్థులు డేటా ఎనలిస్ట్ మరియు బిజినెస్ అనలిస్ట్ తదితరు ఉద్యోగాల అవకాశాలు అందిపుచ్చుకొని అవకాశాలు ఉన్నాయని తెలిపారు .యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులకు స్కిల్స్ పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడానికి వారికి కావలసిన సౌకర్యాలు, సదుపాయాలు మరియు శిక్షణ కార్యక్రమాలు అందిస్తుంటాయని తెలిపారు. ప్రిన్సిపాల్ ఆచార్య సి హెచ్ .లింగరాజు మాట్లాడుతూ ఇ లాంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ,వీటి మీద పట్టు సాధించాలన్నారు .ప్రోగ్రాం కన్వీనర్ మరియు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి. తౌసిఫ్ అహ్మద్ మాట్లాడుతూ ట్రైనింగ్ అందించిన మైక్రోసాఫ్ట్ ,కొనిక్ సొల్యూషన్స్ కు మరియు యూనివర్సిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శిక్షణ తీసుకున్న విద్యార్థిని విద్యార్థులకు రిజిస్టర్ ఆచార్య జి సింహాచలం చేత సర్టిఫికెట్లు ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం .గోపికృష్ణ, డాక్టర్ డి. చంద్రమౌళి ,సి ఎస్ ఈ మరియు ఏఐఎంఎల్ కోఆర్డినేటర్ డాక్టర్ యూ .సతీష్ కుమార్ డేటా సైన్స్ మరియు సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కె .చైతన్య ,ఆన్లైన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ వి..బాలాజీ ,డాక్టర్ సుశీల,

# రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదు!

గుంటూరు:- ఫెడరలిజాన్ని కాపాడటడంటే రాష్ట్రాలకు ఉన్న హక్కులను కాపాడటమేనని, ఫెడరలిజం కొనసాగినంత కాలమే దేశం సురక్షంగా ఉంటుందని, రాజ్యాంగ మౌళిక స్వరూపాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని శాసనమండలి మాజీ సభ్యులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు తెలిపారు. ఈనెల 28వ తేదీ గుంటూరు బ్రాడీపేటలోని బాలానంద కేంద్రం హాలులో రాజ్యాంగ చర్చా వేదిక ఆధ్వర్యంలో గవర్నర్ పాత్ర - భారత రాజ్యాంగం - సుప్రీంకోర్టు తీర్పు అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్తు అధ్యక్షత వహించారు. కె.ఎస్.

లక్ష్మణరావు ప్రసంగిస్తూ పార్లమెంటరీ విధానంలో ప్రధానమంత్రి నాయకత్వాన ఉండే మంత్రి మండలికి మాత్రమే అధికారాలు కలిగి ఉంటాయని, రాష్ట్రపతి, గవర్నర్లు నామ మాత్రపు అధికారాలు కలిగి ఉంటారని తెలిపారు. 35 ఏళ్లు నిండిన భారతీయ పౌరులను గవర్నర్ గా నియమించవచ్చని 155 వ నిబంధనలో పొందుపరిచారని, కేంద్రంలో అధికారంలో గల పార్టీలు తమ ఏజెంట్లుగా గవర్నర్లను నియమిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నాయన్నారు. 1967 తర్వాత దేశ రాజకీయాల్లో సంభవించిన మార్పులను గమనిస్తే పలు రాష్ట్రాల్లో మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని, కేంద్రంలో అధికారం చేపట్టిన పార్టీ ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టేందుకు ఎంచుకుంటున్న సాధనం గవర్నర్లని విమర్శించారు. హైకోర్టు న్యాయవాది డాఎం ఎం.వి. రాజారాం ప్రసంగిస్తూ ఆర్టికల్ 201 రాష్ట్రపతి, గవర్నర్లకు గల విచక్షణాధికారాలను తెలియజేస్తుందని, ప్రభుత్వాలు ప్రతిపాదించిన బిల్లులను నిలుపు చేయడం లేదా తిరిగి వెనక్కి పంపడం చేయవచ్చని పేర్కొన్నారు. ప్రజల అవసరార్థం ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ప్రతిపాదించిన బిల్లులను గవర్నర్లు నిలుపుదల చేస్తున్న లేదా తిప్పి పంపుతున్న సంఘటనలను గమనిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే బలమైన రాజ్యాంగం మనదేనని, రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణానికి, మూలాలకు భంగం వాటిల్లుతున్నప్పుడు సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంటుందని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకై సమస్యలు లేవనెత్తడంలో దక్షిణాది రాష్ట్రాల్లో కేరళ ముందంజలో ఉన్న సంగతిని గుర్తు చేశారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ మంచి పాలకుల చేతిలోనే రాజ్యాంగం చక్కగా అమలవుతుందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేర్కొన్నారని తెలిపారు. నేడు దేశంలో 21 రాష్ట్రాల్లో రాజకీయ



నేతలే గవర్నర్లగా కొనసాగుతున్నారని, గవర్నర్ అనే వ్యక్తి అధికార పార్టీ యొక్క లక్ష్యాలను, ఆశయాలను నెరవేర్చేలా ఉండకూడదన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ బద్ధంగా సరైనది కావచ్చు గాని, కాల పరిమితి లేదు కాబట్టి తమకు భిన్నంగా ఉండే అంశాలను ఆమోదించకుండా అట్టి పెట్టుకునే అవకాశం గవర్నర్లకు లేకపోలేదని, ఈ తీర్పుపై మరలా పునఃపరిశీలన జరగాలని కోరారు. రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధనుల హరి ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతోనే ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్తు ప్రసంగిస్తూ రాజ్యాంగంలోని లోటుపాట్లను చర్చించి సరి చేసుకునే దిశగా రాజ్యాంగ చర్చా వేదిక చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ చర్చా వేదిక సంయుక్త కార్యదర్శి డాఎం టి. సేవకుమార్, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, ఆవాజ్ నేత చిష్టీ, ఎల్.ఎస్ భారవి, వల్లూరి సదాశివరావు, ప్రొఫెసర్ వేణుగోపాల్, టి.వి. సాయిరాం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# గ్రామ స్వరాజ్యానికి పవన్ కల్యాణ్ కొత్త ఊపిరి..!!

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పాలనా చరిత్రలో డిసెంబర్ 4, 2025 సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. దశాబ్దాలుగా పంచాయతీరాజ్ వ్యవస్థలో ఉన్న ఒక అతిపెద్ద లోపాన్ని సరిదిద్దుతూ, రాష్ట్రవ్యాప్తంగా డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కార్యాలయాలు ప్రారంభమయ్యాయి. అయితే, ఇది కేవలం కొన్ని కొత్త ఆఫీసుల ప్రారంభోత్సవం మాత్రమే కాదు. ఇది ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి



పవన్ కళ్యాణ్ముదీర్ఘ ఆలోచన, పట్టుదల, గ్రామీణ భారతం పట్ల ఆయనకున్న అంకితభావానికి నిదర్శనం. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నినాదానికి నిజమైన అర్థం చెప్పే దిశగా పవన్ వేసిన విప్లవాత్మక అడుగు ఇది.సాధారణంగా పాలకులు ఉన్న వ్యవస్థను అలాగే నడిపించడానికి ఇష్టపడతారు. కానీ, పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండే వ్యవస్థలోని లోపాలను వెతకడం మొదలుపెట్టారు. రెవెన్యూ శాఖలో డివిజన్ స్థాయిలో ఆర్డీవో ఉంటారు, పోలీసు శాఖలో డీఎస్పీ ఉంటారు. ఈ ఇద్దరూ తమ శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులను పర్యవేక్షిస్తుంటారు. కానీ, ప్రజలకు అత్యంత అవసరమైన సేవలు అందించే పంచాయతీరాజ్ శాఖలో మాత్రం జిల్లా తర్వాత నేరుగా మండలం మాత్రమే ఉండేవారు. మధ్యలో పర్యవేక్షణ లోపించడం వల్ల పాలన కుంటుపడుతోందని పవన్ కళ్యాణ్ గుర్తించారు. ఈ అంతరాన్ని పూడ్చడానికి ఆయన చేసిన మేధోమథనం ఫలితమే ఈ డీడీవో వ్యవస్థ.

# ఒకే కంటెంట్ తో బోర్ కొట్టిస్తున్న జగన్ ప్రెస్ మీట్స్..

వైసీపీ అధినేత జగన్ ఇటీవల వరుసగా నిర్వహిస్తున్న మీడియా సమావేశాలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. నెలకోసారి లేదా నెలన్నరకోసారి నిర్వహించే ఈ ప్రెస్



మీట్లలో ప్రధానంగా అధికార కూటమిపై విమర్శలే ఎక్కువగా వినిపిస్తున్నాయని అంటున్నారు. అయితే ఆయన ప్రస్తావిస్తున్న మేజారిటీ విషయాలు చాలాకాలం క్రితమే జరిగినవి కావడంతో, అవి తాజా రాజకీయ ప్రవాహానికి పెద్దగా సరిపోవడం లేదనే అభిప్రాయాలు వ్యాప్తి చెందుతున్నాయి.ఇప్పుడు సోషల్ మీడియాలో సమాచారం వేగంగా మారిపోతుంది. ఉదయం వచ్చిన వార్త సాయంత్రానికి వెనకబడిపోతున్న ఈ పరిస్థితుల్లో ఒక నెల రోజులు జరిగిన అన్ని విషయాలను ఒకేసారి మీడియా ముందుంచడం ప్రభావం తగ్గించే అవకాశముందని అనేక మంది భావిస్తున్నారు. రాజకీయాల్లో ప్రతిరోజూ మారే పరిస్థితులకు వెంటనే స్పందించడం, విమర్శలకు వెంటనే కౌంటర్ ఇవ్వడం అవసరమని అనిపిస్తోంది. ఆలస్యంగా స్పందిస్తే ఆ పదును తగ్గిపోతుందని నిపుణుల విశ్లేషణ.

# కూటమి మనుగడపై ఫుల్ క్లారిటీ ఇచ్చేసిన పవన్ కల్యాణ్!

రాష్ట్ర రాజకీయాల్లో ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీ జనసేన మధ్య గ్యాప్ పెరిగిందనే ఊహాగానాలకు, విమర్శలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గట్టి సమాధానం ఇచ్చారు. చిత్తూరు వేదికగా గురువారం కూటమిలోని మూడు పార్టీల నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇది కేవలం ఒక సాధారణ కార్యక్రమం కాదు. కూటమి ఐక్యతకు, భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసిన ఒక సభగా ఇది నిలిచింది. కొంతకాలంగా, పవన్ కల్యాణ్‌ను కీలక సమావేశాలకు పిలవట్లేదనే ఆరోపణలున్నాయి. ఉదాహరణకు, విశాఖ ఇన్వెస్టర్స్ సమ్మిట్, అమరావతి మాక్ అసెంబ్లీలకు ఆహ్వానించలేదనే వార్తలు ప్రముఖంగా వినిపించాయి. సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్‌తో ఆయనకు చెడింది అనే ప్రచారమూ జోరుగా సాగింది. ఈ విమర్శల మధ్య, కూటమిలో చంద్రబాబు, లోకేశ్ హవా మాత్రమే నడుస్తోందని, పవన్‌ను పట్టించుకోవడం లేదనే అపవాదు కూడా వచ్చింది. అయితే, ఈ విమర్శలన్నింటినీ చిత్తూరు సమావేశంతో పవన్ కల్యాణ్ తిప్పి కొట్టగలిగారు. డిప్యూటీ సీఎంగా ఆయన చొరవ తీసుకుని, కూటమి భాగస్వామ్య పక్షాల నేతలందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం, వారికి స్వయంగా దిశానిర్దేశం చేయడం ఇదంతా కేవలం ఊహాగానాలకు ముగింపు మాత్రమే కాదు, ఇది కూటమి ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. కూటమి పార్టీల



నేతలతో పవన్ కల్యాణ్ ఇలాంటి సమగ్ర సమావేశాన్ని నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో ఆయన చేసిన ప్రసంగం, ఆయన తాత్వికత, రాజకీయ పరిణతిని స్పష్టం చేసింది. కూటమి కేవలం ఐదేళ్లు కాకుండా, రాబోయే 15 ఏళ్లపాటు అధికారంలో ఉండాలనే సుదీర్ఘ లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ మాటలు, కూటమి భాగస్వామ్యం కేవలం తాత్కాలిక అవసరం కాదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం తీసుకున్న చారిత్రక నిర్ణయమని తేల్చి చెప్పాయి. "అధికారంలోకి వచ్చింది గొడవలు పడడానికి కాదు," అంటూ కూటమి నేతలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని హితవు పలికారు. పాలనలో గానీ, పార్టీల మధ్య సంబంధాలలో గానీ ఎటువంటి ఆరాచకాలు, గందరగోళం లేకుండా ఉండాలని పవన్ ఉద్ఘాటించారు. ''రాష్ట్రం బాగుండాలి, అరాచకాలు ఆగాలి" అనే ఒకే ఒక ఉద్దేశంతో మూడు పార్టీలు కలిసి పని చేశాయని గుర్తు చేశారు. కూటమిగా కలిసినప్పుడు చిన్న చిన్న గొడవలు సహజమేనని, అయితే కలిసి కూర్చుని మాట్లాడుకుంటే వాటికి పరిష్కారం లభిస్తుందని నొక్కి చెప్పారు. ఈ వ్యాఖ్యలు, కూటమిలో నెలకొన్న చిన్నపాటి విభేదాలకు అంతర్గత చర్చలతో ముగింపు పలకవచ్చనే సంకేతాన్ని ఇచ్చాయి. చంద్రబాబు, లోకేశ్ నాయకత్వానికి అనుబంధంగా కాకుండా, కూటమిలో జనసేనాని తనదైన ప్రత్యేక పాత్రను పోషిస్తూ, అన్ని భాగస్వామ్య పక్షాల నేతలను ఏకతాటిపైకి తీసుకురావడం, వారికి దిశానిర్దేశం చేయడం రాజకీయ పరిశీలకులను సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సమావేశం ద్వారా పవన్ కల్యాణ్ ఎవరెన్ని కుట్రలు చేసినా కూటమి మనుగడకు సమస్య లేదు అనే నిజాన్ని మరోసారి స్పష్టంగా నిరూపించారు. కూటమిలోని కీలక నాయకుల మధ్య ఎటువంటి గ్యాప్ లేదని, ఉన్నదంతా ఒకే ఉమ్మడి లక్ష్యం అని ఆయన చర్యలు చాటి చెప్పాయి. దీంతో కూటమి పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం విశ్వాసాన్ని ఈ చిత్తూరు సమావేశం పెంచింది. రాజకీయ విమర్శలు, ఊహాగానాలు ఒకవైపు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కూటమి నాయకత్వం మధ్య ఐక్యత బలంగా ఉందని పవన్ కల్యాణ్ నిరూపించారు.

పట్టించుకోవడం లేదనే అపవాదు కూడా వచ్చింది. అయితే, ఈ విమర్శలన్నింటినీ చిత్తూరు సమావేశంతో పవన్ కల్యాణ్ తిప్పి కొట్టగలిగారు. డిప్యూటీ సీఎంగా ఆయన చొరవ తీసుకుని, కూటమి భాగస్వామ్య పక్షాల నేతలందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం, వారికి స్వయంగా దిశానిర్దేశం చేయడం ఇదంతా కేవలం ఊహాగానాలకు ముగింపు మాత్రమే కాదు, ఇది కూటమి ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.

# కోడి పందేలలో పోయిన రాజ్యం -పల్నాటి యుద్ధం చూద్దాం రండి.

మాచర:-మాచర్ల నియోజకవర్గం కారంపూడి వీరుల మహోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగవ రోజు అద్యంతం ఉత్కంఠభరితంగ సాగిన కోడిపోరు ఉత్సవంలో మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి , నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు తో కలసి పాల్గొని వీరుల దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఈ సందర్భంగా పలనాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ మాట్లాడుతూ అలనాటి కారంపూడి వీరుల పేర్లు పాలన కథలో ప్రధానంగా గుర్తించబడతాయి ముఖ్యంగా బ్రహ్మనాయుడు మరియు అతని కుమారుడు బాలచంద్రుడు ఈ యుద్ధంలో పోరాడిన ఇతర వీరులు కూడా ఉన్నారు. అయితే వారి పేర్లు తరచుగా పల్నాటి చరిత్ర మరియు పురాణాల్లో ముఖ్యంగా కలిగి ఉన్నాయి బ్రహ్మనాయుడు పలనాటి వీరులతో ముఖ్యుడు కారంపూడి యుద్ధంలో ప్రధాన నాయకుడిగా



ఉన్నాడు. బాలచంద్రుడు బ్రహ్మనాయుడు కుమారుడు ధైర్యంగా పోరాడే యుద్ధ లో వీరమరణం పొందాడు, నాగమ్మ ఆమె ఒక నాయకురాలు కారంపూడి యుద్ధంలో పాల్గొన్నది. నల్గామ రాజు మంత్రిగా ఉన్న నాగమ్మ యుద్ధం తర్వాత క్షేత్రం నుండి పారిపోయింది అని తెలియజేశారు. పలనాటి యుద్ధంలో మరణించిన 66 మంది వీరుల పేర్లను కార్తీక అమావాస్య నుంచి ఐదు రోజులపాటు కారంపూడి లో నిర్వహించే ఆరాధన

ఉత్సవాలలో స్మరించుకుంటారని తెలిపారు.

## చైనా పర్యటన ముగించుకుని తిరుగు పయనం - బలసాని!...



ప్రత్తిపాడు:-వ్యాపార నిమిత్తం, చైనా పర్యటనను పూర్తిచేసుకుని, తిరుగుపయనం అయిన, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి “శ్రీ బలసాని కిరణ్ కుమార్” 04-12-2025 అనగా, “గురువారం” నాటి నుండి, “బలసాని కిరణ్ కుమార్”, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.కావున, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు మరియు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఈ విషయాన్ని తెలియజేశారు.

# దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ!....



వినుకొండ:- ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాల ‘బంగారు పాలన’ పూర్తి చేసుకున్న సందర్భంగా వినుకొండ పట్టణంలో ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం నందు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 40 ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గారు దివ్యాంగులకు స్వయంగా ట్రై సైకిళ్లను అందజేసి వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. ఈ ట్రై సైకిళ్ల పంపిణీ ద్వారా దివ్యాంగులు తమ దైనందిన పనులను సులభంగా పూర్తి చేసుకుని, స్వయంసమృద్ధి సాధించడానికి వీలవుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర గ్రంధాలయ సంస్థ పరిషత్ చైర్మన్ లిగోనుగుంట్ల కోటేశ్వరరావు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు. జనసేన నాయకులు నాగ శీను రాయల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాల్ మని ఉచ్చులో చిరు ఉద్యోగులు- పరిష్కారం చూపుతామన్న బూర్ల!....



ప్రత్తిపాడు:-ఎమ్మెల్యే ని ఆశ్రయించడంతో అధికారులకు సూచించి తగిన పరిష్కారం చూపుతామని తెలిపిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు ఈ సందర్భంగా శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ.కాల్ మని వ్యాపారులు.ఎంతటి వారైనా

వదిలేప్రసక్తి లేదు. చిరు ఉద్యోగస్తులందరికీ అప్పులు ఇచ్చి ఇబ్బందులు పెడుతున్న వడ్డీ వ్యాపారులు. ప్రత్తిపాడు మరియు ఇతర నియోజకవర్గాలలోని 2400 మంది చిరు ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంటూరు నగరానికి చెందిన ముప్పాళ్ళ నాగరాజు, కొండమడుగుల రత్నారెడ్డి మరియు ఇతర మహిళలు. కాల్ మని బాధిత ఉద్యోగులను కాపాడటానికి ప్రభుత్వం ఎప్పుడుసిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బాధిత చిరు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్లో రజిత పథకం సాధించిన అశోక్!



ఏ.ఎన్. యూ:- ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అనుబంధ కళాశాల ఎస్ కే బి ఆర్ కాలేజ్ మాచర్ల నందు బిఎ రెండవ సంవత్సరం చదువుతున్న ఎం అశోక్ ఇటీవల రాజస్థాన్ బికినీరులో జరిగిన కేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ నందు వెయిట్ లిఫ్టింగ్ 94 బాడీ వెయిట్ విభాగంలో పాల్గొని రజిత పథకం సాధించాడు. నేడు మర్యాదపూర్వకంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఇన్చార్జి వాయిస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కే గంగాధర్ రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి సింహాచలం ని కలవడం జరిగింది వారు అశోక్ కుమార్ ని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ పిపిఎస్ పాల్ కుమార్ , డాక్టర్ సిహెచ్ వెంకట్రావు, ప్రిన్సిపల్ ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఏ ముప్పాళ్ళ మరియు వెయిట్ లిఫ్టింగ్ కోచ్ కే కార్తీక్ పాల్గొన్నారు.

# పేదలకు ఆపన్నహస్తం




గిద్దలూరు టౌన్ :-అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక ఆపన్న హస్తమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 63 మందికి రూ.43,80,714 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చన్నారు. వారికి అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పొందవచ్చన్నారు. అనారోగ్య సమస్యలతో అనేక మంది పేదలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి అండగా నిలువాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలోని 710 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.6,28,25,619 పంపిణీ.



# పంత్ కు చోటు.. రుతు రాజ్ పై వేటు..



IND Vs SA: 3 వన్డేల సిరీస్ లో భాగంగా టీమిండియా రాంచీ వేదికగా జరిగిన మ్యాచ్లో గెలిచింది. ఏకంగా 349 పరుగులు చేసి.. తమ బ్యాటింగ్ సత్తా ఏమిటో దక్షిణాఫ్రికా బౌలర్లకు చూపించింది. ఇదే జోరు రెండవ వన్డేలో కూడా ప్రదర్శించాలని టీమిండియా భావిస్తోంది. ఈ లోపాలు అధిగమిస్తే ‘‘రాయ్ పూర్’’ సొంతమయ్యేది!.తొలి వన్డేలో విరాట్ సెంచరీ చేశాడు, రోహిత్, కేఎల్ రాహుల్ అర్థ సెంచరీలతో అదరగొట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం రాయిపూర్ వేదికగా జరిగే రెండవ వన్డేలో వీరి ముగ్గురిపై భారీ అంచనాలు ఉన్నాయి.. వీరు ముగ్గురు గనుక అదరగొడితే టీమిండియాకు తిరుగు ఉండదు.. మరోవైపు తొలి వన్డేలో గైక్వాడ్ విఫలమయ్యాడు. బ్యాటింగ్ చేయడంలో తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. ఈ నేపథ్యంలో రెండవ వన్డేకు అవకాశం ఇస్తారా? అనే ప్రశ్న అందరిలోనూ వ్యక్తమౌతోంది. బీభత్సంగా బ్యాటింగ్ చేసే పంత్ ను సైతం రిజర్వ్ బెంచ్ కు పరిమితం చేసి అవకాశం కల్పిస్తే గైక్వాడ్ దానిని వినియోగించు కోలేకపోయాడు. ఈ నేపథ్యంలో అతడిని రెండవ వన్డేలో రిజర్వ్ బెంచ్ కు పరిమితం చేసి, రిషబ్ పంత్ కు అవకాశం కల్పిస్తారని ప్రచారం జరుగుతోంది. కొన్ని జాతీయ మీడియా సంస్థలు కూడా ఈ దిశగా వార్తలను ప్రసారం చేశాయి. అయితే దీనిపై మేనేజ్మెంట్ ఇంతవరకు ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు..ఒకవేళ తొలి వన్డేలో విఫలమైన గైక్వాడ్ ను పక్కన పెడితే తప్పుడు సంకేతాలు వెళ్తాయని మేనేజ్మెంట్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. కొన్ని స్పోర్ట్స్ వెబ్సైట్లు కూడా ఇదే దిశగా కథనాలను పబ్లిష్ చేశాయి. ఈ ప్రకారం గైక్వాడ్ కు రెండో వన్డేలో చోటు లభిస్తుందని తెలుస్తోంది. ఒకవేళ రెండో వన్డేలో కూడా అతడు విఫలమైతే.. పంత్ కు మూడో వన్డేలో చోటు లభిస్తుందని సమాచారం.పంత్ కు ఫామ్ తో సంబంధం ఉండదు. అతడిదైన రోజు నిలువరించడం సాధ్యం కాదు. ఎంతటి బౌలర్ల అయినా సరే అతని ముందు తలవంచాల్సిందే. ఫార్మేట్ తో సంబంధం లేకుండా వేగంగా పరుగులు చేయడం అతడి నైజం. అతడు జట్టులోకి వస్తే బలం పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు. ఇటీవలి టెస్ట్ సిరీస్ లో అతడు విఫలమైనప్పటికీ మేనేజ్మెంట్..



# ప్రేమంటే – తాజ్ మహల్ ప్రేమ కాదు కానీ డీసెంటే

స్టార్ ఇమేజ్, మాస్ హీరో ఇమేజ్ అంటూ రొట్ట పాత్రల వెంట, మూస కథల వెంట పరిగెత్తకుండా విభిన్నమైన పాత్రలను, కథలను ఎంచుకుంటూ సాగిపోతున్న హీరో ప్రియదర్శి. కోర్ట్ సినిమాతో సూపర్ సక్సెస్ సాధించినా తర్వాత రిలీజ్ అయిన సిల్లీ స్నేహితుల 'మిత్రమండలి' తో బోల్తా పడ్డాడు. తాజాగా 'ప్రేమంటే' అంటూ ఒక కామెడీ ఎంటర్టైనర్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ట్రైలర్ చూస్తే ఇదేదో సరదాగా సాగే భార్యా భర్తల పోరాటంలాగా అనిపించింది. మరి భార్యాభర్తల పోరాటం నిజంగానే నవ్వులు పంచిందా లేదా ఉసూరుమనిపించిందా అనేది రివ్యూలో చూద్దాం. మధుసూధన రావ్.. మది(ప్రియదర్శి) ఒక దొంగ. పాతకాలం దొంగలాగా బుర్రమీసం నడుమున బెల్టు, ఒంటికి నూనె లాంటి పాతకాలం పద్దతులు కాకుండా జెన్ జీ స్టైల్లో సుజాత సెక్యూరిటీ సర్వీసెస్ అంటూ ఒక కంపెనీ నడుపుతుంటాడు. ఒక ఐటీ ఉద్యోగిలాగా ఎంతో క్లాసుగా ఉంటాడు. తన స్నేహితులే సుజాత సెక్యూరిటీ సర్వీసెస్ లో ఉద్యోగులు.. అంటే తోడుదొంగలు. ఎవరికీ దొరక్కుండా జాగ్రత్తగా దొంగతనాలు చేస్తూ కాలం గడుపుతున్న మది జీవితంలోకి రమ్య(ఆనంది) ఎంట్రీ ఇస్తుంది. ఇద్దరికీ పెళ్లి కూడా అవుతుంది. హనీమూన్ పీరియడ్ ఎంతోకాలం ఉండదు కదా.. పైగా హీరోగారు దొంగాయె. మెల్లగా భార్యకు అనుమానం మొదలవుతుంది. ఈ ప్రపంచంలో ఉండే అందరూ భార్యలలాగే రమ్య గట్టిగా ఆరాలు తీస్తుంది.. కేకలు వేస్తుంది భర్త దొంగ అనే గుట్టువిప్పుతుంది. తర్వాత ట్విస్ట్ ఏంటంటే ఇద్దరూ విడిపోతారు అనుకున్నారా.. ? ఇలా జరిగితే రొట్ట కథ రొటీన్ కథ అవుతుంది. ఇక్కడ వచ్చిన ట్విస్ట్ ఏంటి .. వీరి జీవితాల్లోకి బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ ఏదో సాధించాలనుకుని ఉవ్విళ్ళూరుతున్న ఆశా మేరీ(సుమ కనకాల) ఎందుకు తొంగి చూసింది. చూస్తే ఏం కనపడింది.. తర్వాత ఎలాంటి మలుపులు తీసుకుందనేది మిగతా కథ.. ఇప్పుడు ఐబొమ్మ కూడా లేదు కాబట్టి సినిమా హాల్లో చూసి తెలుసుకోవాలి.




కామెడీ ఎంటర్టైనర్ కు కావాల్సిన సరుకు అంతా కథలో ఉంది. ప్రియదర్శి పాత్ర పర్మనెంట్ గా దొంగగా ఉండిపోవాలని అనుకోదు కానీ కొన్ని కుటుంబ సమస్యల వల్ల దొంగతనాలు కొనసాగించాల్సి వస్తుంది. తీరా దొంగతనాలు ఆపేద్దాం అనుకున్న సమయంలోనే ఆపలేని పరిస్థితులు ఎదురవుతాయి. మరోవైపు హీరోయిన్ పాత్ర థ్రిల్ థ్రిల్ అంటూ చేసిన హంగామా కిక్ సినిమాలో రవి తేజ పోషించిన పాత్ర ను గుర్తుకు తెస్తుంది కానీ ఈ సినిమాలో హీరోయిన్ కు సూటయింది. చాలా చోట్ల కామెడీ వర్క్ అవుట్ అయింది. డైలాగ్స్ బాగున్నాయి.

# పచ్చి ఉల్లిపాయలతో జాగ్రత్త.. ఈ సమస్యలు ఉన్నవారు తింటే అంతే సంగతులు..

ఉల్లిపాయలు రోగనిరోధక శక్తిని పెంచి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే మైగ్రేన్ లేదా గుండెల్లో మంట సమస్యలతో బాధపడేవారు మాత్రం పచ్చి ఉల్లిపాయలు తినకుండా ఉండటం లేదా తగ్గించడం చాలా మంచిది. ఉడికించిన ఉల్లిపాయలు తీసుకోవడం ద్వారా ప్రయోజనాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.భారతీయ వంటకాల్లో ఉల్లిపాయల పాత్ర చాలా ముఖ్యమైనది. ఉల్లిపాయ లేకుండా ఏ వంట కూడా పూర్తి కాదంటే అతిశయోక్తి కాదు. సలాడ్లు, చట్నీలు, శాండ్‌విచ్‌లలో, ముఖ్యంగా నాన్-వెజ్ వంటల్లో ఉల్లిపాయ తప్పనిసరి. ఉల్లిపాయలు విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, మొక్కల ఆధారిత సమ్మేళనాలతో నిండి ఉంటాయి. కాబట్టి అవి రోగనిరోధక శక్తిని పెంచి, మొత్తం ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే ఉల్లిపాయలు ఆరోగ్యానికి మంచివైనా కూడా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా సున్నితమైన శరీరం ఉన్నవారు వీటిని తినడం వల్ల అనేక సమస్యలను ఎదుర్కోవచ్చు. ఉల్లిపాయలు ఎవరు తినొద్దు అంటే..?




కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు పచ్చి ఉల్లిపాయలను లేదా ఉల్లిపాయలను పూర్తిగా నివారించడం లేదా తగ్గించడం మంచిది.**మైగ్రేన్ సమస్యలు ఉన్నవారు:** పచ్చి ఉల్లిపాయల్లో టైరమైన్ అనే అమ్ల సమ్మేళనం ఉంటుంది. కొంతమందిలో ఈ టైరమైన్ అమ్లం తలనొప్పి, మైగ్రేన్లను ప్రేరేపించే అవకాశం ఉంది. మైగ్రేన్ సమస్య ఉన్నవారు పచ్చి ఉల్లిపాయల వాడకాన్ని తగ్గించడం మంచిది. **దుర్వాసన జీర్ణ సమస్యలు:** ఉల్లిపాయల్లో ఉండే సల్ఫర్ సమ్మేళనాల కారణంగా వాటిని తిన్న తర్వాత నోటి దుర్వాసన చాలా కాలం పాటు ఉంటుంది. (ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్), సున్నితమైన కడుపు ఉన్నవారిలో ఉల్లిపాయలు గ్యాస్, కడుపు నొప్పి వంటి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి.

అలెర్జీ ఆమ్లత్వ సమస్యలు: చాలా అరుదుగా, ఉల్లిపాయలు కొందరికి అలెర్జీలకు కారణమవుతాయి. ఇది చర్మం దురద, కళ్లు నీరు కారడం లేదా పెదవులు, నాలుక వాపు రూపంలో కనిపిస్తుంది. (గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ డిసీజ్) ఉన్నవారు పచ్చి ఉల్లిపాయలు తింటే అది అన్నవాహిక స్పింక్టర్‌ను సడలించి, గుండెల్లో మంట, పుల్లని రుచి వంటి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. రాత్రిపూట తింటే ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది.

**ఉల్లిపాయల ఆరోగ్య ప్రయోజనాలు**

పై ప్రతికూలతలు ఉన్నప్పటికీ, ఉల్లిపాయలు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి..దీర్ఘకాలిక వ్యాధుల నివారణ: ఉల్లిపాయలు క్యాన్సర్, మధుమేహం, గుండె జబ్బులను నివారించడానికి సహాయపడతాయి.

**కంటి ఆరోగ్యం:** వాటిలోని క్వెర్సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**జీర్ణ వ్యవస్థ:** ఇందులో ఉండే ఫ్రక్టాన్లు ప్రీబయోటిక్స్‌గా పనిచేసి, ఆరోగ్యకరమైన గట్ బాక్టీరియా పెరుగుదలకు సహాయపడతాయి.

**గుండె ఆరోగ్యం:** అవి రక్తపోటును తగ్గించి, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో తోడ్పడతాయి.

**డయాబెటిస్ జీర్ణ సమస్యలు ఉన్నవారికి చిట్కాలు**

**డయాబెటిస్:** ఉల్లిపాయల గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది కాబట్టి మధుమేహం ఉన్నవారికి ఇవి మంచివి.

తీసుకోవాల్సిన చిట్కాలు జాగ్రత్తలు

ఉల్లిపాయలను మితంగా తినడం ఆరోగ్యానికి మంచిది .

పచ్చి ఉల్లిపాయలు పడకపోతే.. వాటికి బదులుగా ఉడికించిన ఉల్లిపాయలను తీసుకోవచ్చు.

ఉల్లిపాయల దుర్వాసన నుండి బయటపడటానికి పాలు లేదా పుదీనా ఆకులు తినడం మంచిది.

మీకు ఉల్లిపాయ అలెర్జీ ఉందని అనుమానం ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.